TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 8480617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 72 సోమవారం, ఏప్రిల్ 06, 2026 , పేజీలు - 08 వెల : 4/-

### హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

# ప్రభుత్వానికి సీజేఐ అభినందనలు



**రంగారెడ్డి జిల్లా :** రాజేంద్రనగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైకోర్టు రెండో జోన్ భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శంకుస్థాపన చేసే ప్రదేశానికి చేరుకున్న జస్టిస్ సూర్యకాంత్?కు రేవంత్ రెడ్డి సహా న్యాయమూర్తులు, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సీజేఐ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భవన నిర్మాణానికి సంబంధించిన నమూనాలను పరిశీలించారు. నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేద పండితుల సమక్షంలో జరిపిన శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజేఐ మాట్లాడారు. దాదాపు 23 ఏళ్ల సుదీర్ఘ కాలంగా న్యాయ వ్యవస్థలో పనిచేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే హైకోర్టు జోన్-1 భవన కాంప్లెక్స్ నిర్మాణంలో ఉందని, ప్రస్తుతం హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్ అనేవి ప్రజలకు విజిబుల్ జ్యుడీషియరీ అని, కోర్టు గది వెనక మరో ప్రపంచం ఉంటుందని తెలిపారు. కోర్టు కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయని, జడ్జిల నివాస సముదాయాల్లో కార్యకలాపాలు నడుస్తూనే ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు నిర్మాణ పనులు చేపడుతున్న ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలన కొనసాగుతోందని కితాబిచ్చారు. జ్యుడీషియరీ వ్యవస్థ నిర్మాణంలో సానుకూల దృక్పథంతో సాగుతున్నారు. ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఏర్పాటు అనేది రాజ్యాంగ బాధ్యత. కోర్టు ఏర్పాటు న్యాయ అవసరమే కాదు, నిబద్ధతతో ఏర్పాటు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జోన్ -1 నిర్మాణం బాగా జరుగుతోంది. జ్యుడీషియరీ, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా ముందుకు వెళ్లాల్సి ఉంది. వందేళ్ల అవసరాలకు తగిన విధంగా మౌలిక సౌకర్యాల కల్పన తప్పనిసరి. - సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ఈ ప్రాజెక్టు ఓ గొప్ప అవకాశం : హైకోర్టు భవన నిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ నాయకుల జీవితాల్లో ఇలాంటి సందర్భం అరుదుగా వస్తుందన్నారు. ప్రార్థనా మందిరాల నిర్మాణంలో పాల్గొనడం అరుదుగా వస్తుందని, హైకోర్టు కాంప్లెక్స్ అనేది అన్ని వర్గాల ప్రజలకు ఆలయం వంటిదని వ్యాఖ్యానించారు. లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియరీ వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేస్తాయన్న సీఎం, సామాన్య ప్రజలు న్యాయం కోసం చివరగా కోర్టు తలుపు తడతారన్నారు. హైకోర్టు కాంప్లెక్స్ ప్రాజెక్టు చేపట్టడం తనకు, తమ ప్రభుత్వానికి గొప్ప అవకాశంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌కు బబ్బర్ షేర్ ప్రచారం

- మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు



**అసోం:** అసోంను ఏకం చేయటానికి సంగీతకారుడు జుబీన్ గార్గ్ తన జీవితమంతా కృషి చేశారని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. ఆయన ఎప్పుడు కూడా ఎవరితో దురుసుగా ప్రవర్తించలేదన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం కూడా ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచటమే అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున బిశ్వనాథ్ జిల్లాలో ప్రచారం చేసిన రాహుల్, బీజేపీ, అసోం సీఎం హిమంత బిశ్వశర్మపై విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మపై తమ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందని రాహుల్ హామీ ఇచ్చారు."6 గిరిజన జాతులకు ఎస్టీ హోదా కల్పిస్తాం. తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసే మొదటిపని నెలవారీ నగదు బదిలీ కింద ప్రతి మహిళ ఖాతాలో డబ్బు జమ చేస్తాం. చిరు వ్యాపారం చేయాలనుకునే మహిళల ఖాతాలో 50వేలు జమచేస్తాం. వందరోజుల్లో జుబీన్ గార్గ్ కేసులో విచారణ జరిపి బాధ్యులకు శిక్షపడేలా చూస్తాం. కాంగ్రెస్ బబ్బర్ షేర్ ప్రచారం చేస్తున్నాడని మా ప్రత్యర్థులకు నిద్రపట్టడం లేదు"

### కేరళ ఎన్నికలపై పశ్చిమాసియా

# యుద్ధ ప్రభావం



**కేరళ :** ఏప్రిల్ 9న ఒకే విడతలో జరగనున్న కేరళ అసెంబ్లీ ఎన్నికలపై పశ్చిమాసియా యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతోంది. కేరళ ఆర్థిక వ్యవస్థకు 'గల్ఫ్ దేశాలే' ప్రాణాధారం. కానీ ఇప్పుడు అక్కడ నెలకొన్న యుద్ధ వాతావరణం కేవలం ఆర్థిక వ్యవస్థనే కాదు, కేరళ ఎన్నికల ఫలితాలను సైతం శాసించేలా కనిపిస్తోంది. ఓట్లు వేసేందుకు స్వదేశానికి వచ్చే ప్రవాస భారతీయుల సంఖ్య భారీగా పడిపోతుండటంతో నువ్వా నేనా అన్నట్లు అనేక నియోజకవర్గాల్లో పోటీ నెలకొంది. కాగా, ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే అధికారం నిలబెట్టుకోవడానికి ఎల్?డీఎఫ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అలాగే కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్?? సైతం గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తోంది. మరోవైపు, బీజేపీ కూడా ఈ సారి ఎన్నికల్లో విజయం సాధించాలని శాయశక్తులా పోరాడుతోంది.? మరి ఈ పరిస్థితుల్లో గల్ఫ్ యుద్ధం కేరళ ఎన్నికల ముఖచిత్రాన్ని ఎలా మార్చేస్తుందో ఈ కథనంలో చూద్దాం.గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మంది!సాధారణంగా కేరళ ఎన్నికలు వస్తున్నాయంటే చాలు గల్ఫ్ దేశాల నుంచి దాదాపు 50 వేల మందికి పైగా ప్రవాస భారతీయులు ప్రత్యేక విమానాల్లో వచ్చి మరీ తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. కానీ ఈ ఎన్నికల్లో ఆ సంఖ్య అనూహ్యంగా 5,000 కంటే దిగువకు పడిపోతుందని అంచనా. యుద్ధం కారణంగా ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు, గగనతల ఆంక్షలతో విమాన సర్వీసుల రద్దు, గల్ఫ్ దేశాల్లో తలెత్తిన సెలవుల సంక్షోభం దీనికి ప్రధాన కారణాలు. యుద్ధ భయంతో దుబాయ్, దోహా తదితర ప్రాంతాల్లోని కంపెనీలు తమ ఉద్యోగుల సెలవులను కేవలం 10-12 రోజులకు కుదించాయి. దీంతో ఒక్క ఓటు కోసం వేలకు వేలు ఖర్చుపెట్టుకుని కేరళ రావడం ప్రవాసులకు ఆర్థికంగా పెను భారంగా మారింది. ఏకంగా 2.4 లక్షల మంది ఓవర్సీస్ ఓటర్లు నమోదు చేసుకున్నప్పటికీ ఈసారి పోలింగ్ బూత్‌లకు వచ్చేవారి సంఖ్య రికార్డు స్థాయిలో పడిపోనుంది.కేరళ రాజకీయాల్లో కేవలం వందల ఓట్ల తేడాతోనే అభ్యర్థుల తలరాతలు మారుతుంటాయి. ప్రవాస ఓటర్ల రాక తగ్గడం స్వింగ్ సీట్లలో భారీ ప్రభావం చూపనుంది. ముఖ్యంగా వడకర, నాదాపురం, పొన్నాని, చావక్కాడ్ లాంటి నియోజకవర్గాల్లో ప్రవాస ఓటర్ల ప్రభావం అత్యధికం. గతంలో ముస్లిం లీగ్ , యూడీఎఫ్ అనుబంధ సంస్థలు ఫ్లైట్స్ బుక్ చేసి మరీ ఓటర్లను రప్పించేవి. కానీ ఇప్పుడు ఈ ఓటర్లు గల్ఫ్‌కే పరిమితం కావడం యూడీఎఫ్‌నకు గట్టి ఎదురుదెబ్బగా మారే అవకాశముంది. ఇదే అదనుగా ఆయా స్థానాల్లో పట్టు సాధించాలని ఎల్‌డీఎఫ్, ఎన్‌డీఏ కూటములు వ్యూహాలు రచిస్తున్నాయి.

### ఆ ఐదు తీర్మానాలు

# పరిష్కరించాల్సిందే



**హైదరాబాద్:** సింగరేణి సంస్థ గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం అవగాహన లేకపోవటం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కార్మికుల మీద ప్రేమతో సంస్థను కాపాడుకుంటూ ముందుకు తీసుకెళ్లాలన్న సోయి ప్రభుత్వానికి లేదన్నారు. పార్టీలు ఏవైనా సరే అందులో ఉండే ట్రేడ్ యూనియన్లు మాత్రం కార్మికుల కోసమే మాట్లాడాలని కవిత హితవుపలికారు. జెండాలన్నీ పక్కన పెట్టి కార్మికుడికి మంచి చేయటమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం ముగింపు సందర్భంగా కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ..'సింగరేణిపై రేవంత్ సర్కార్‌కు అవగాహన లేదు. నైనీ బ్లాక్‌కు సంబంధించి మన కార్మికులు చేసిన ఆందోళనతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది.

### ఏ ఎన్నికలు జరిగినా ఏ పార్టీతో

# పొత్తు పెట్టుకోం



**జనగామ, ఏప్రిల్ 05:** రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో జరిగిన బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఆదివారం జనగామలో టీ బీజేపీ చీఫ్ ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని విధాల ఈ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వెళ్లి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రమే నగదు ఇస్తుందని వివరించారు. రాష్టంలో ఎక్కడ చూసినా అవినీతి పేరుకు పోయిందంటూ ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణలో ఎవ్వరు కూడా తృప్తిగా లేరన్నారు.ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలు యుద్ధాలతో ఇబ్బంది పడుతున్నారు కానీ.. దేశంలో మోదీ నాయకత్వంలో మాత్రం ప్రజల అంతా ప్రశాంతంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో ఏ కొరత లేకున్నా గ్యాస్, పెట్రోల్ కొరత ఉందంటూ ఫేక్ ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌పై ఎన్ రామచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో లాక్ డ్రైన్లు, బ్రేక్ డౌన్లు ఉండవని ఎన్ రాంచందర్ రావు తెలిపారు.

### బట్టలు మార్చినంత ఈజీగా

# పార్టీలు మార్చను



**హైదరాబాద్, ఏప్రిల్ 05:** బట్టలు మార్చినంత ఈజీగా తాను పార్టీలు మారను అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కుండబద్దలు కొట్టారు. నేటికి బీఆర్ఎస్ నుంచి తనను కేసీఆర్ మెడ పట్టి బయటకు గెంటేసి ఐదేళ్లు అవుతోందన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీ మారతానంటూ జరుగుతున్న ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. బీఆర్ఎస్ నిరంకుశ విధానాలు నచ్చకనే.. తాను బయటకు వచ్చానన్నారు. అదే విధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి లాంటి నేతలు సైతం ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు.ఏ పార్టీలో అయినా పోటీ ఉంటుందని ఎంపీ ఈటల అన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారే వ్యక్తిని కాదన్నారు. ఏదో ఆశించి పార్టీ మారినట్లు కొంత మంది తనపై ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికీ తప్పు అని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారని.. ఈ సందర్భంగా ఈటల గుర్తు చేసుకున్నారు. రాజేంద్ర నీలాంటి పోటెన్షియల్ ఉన్న లీడర్ తమ పార్టీలోకి రావాలని ఆయన ఆకాంక్షించారని చెప్పారు. పార్టీ మారే విధానంలో తాను చేసింది కరెక్ట్ అనుకోవడం లేదని ఎంపీ ఈటల అభిప్రాయపడ్డారు. కానీ అప్పటి పరిస్థితుల్లో పార్టీ మారక తప్పలేదని ఆయన పేర్కొన్నారు. తాను నిత్యం సోషల్ మీడియాలో ఉండే వ్యక్తిని కాదని.. ప్రజలతో ఉండే మనిషినని చెప్పారు. పార్టీ నుంచి బయటకు పంపే క్రమంలో తనను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారని.. మొత్తం వ్యవస్థను చేతిలో పెట్టుకొని తనను అత్యంత దారుణంగా అవమానించారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా మళ్లీ తాను అదే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తాననే ప్రచారం సాగుతోందని మండిపడ్డారు.


# ఖానాపూర్ చైర్‌పర్సన్‌గా అంకం మౌనిక




**నిర్మల్:** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠంపై నెలకొన్న ఉత్కంఠకు ఆదివారం తెరపడింది. అనూహ్య రాజకీయ పరిణామాల మధ్య భారతీయ జనతా పార్టీ (బిజెపి), బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీకి చెందిన అంకం మౌనిక ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితంతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలు మొదలయ్యాయి. ఉత్కంఠ రేపిన వార్డుల లెక్కలు ఖానాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. బీఆర్ఎస్: 4 స్థానాలు బీజేపీ: 4 స్థానాలు కాంగ్రెస్: 3 స్థానాలు స్వతంత్ర అభ్యర్థి: 1 స్థానం అధికార పార్టీ కాంగ్రెస్‌కు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు 'ఎక్స్ అఫిషియో' సభ్యుడిగా మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీ బలం నాలుగుకు చేరుకుంది. దీంతో చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనే అంశంపై గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చ సాగింది. స్వతంత్ర అభ్యర్థి ఎటు మొగ్గు చూపుతారో అన్న ఆందోళన అన్ని పార్టీల్లోనూ నెలకొంది. అనూహ్యంగా చేతులు కలిపిన బీజేపీ బీఆర్ఎస్ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ దక్కించుకోకుండా అడ్డుకోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. రాష్ట్ర స్థాయి లో ప్రత్యర్థులగా ఉన్న ఈ రెండు పార్టీలు, స్థానిక సంస్థలో మాత్రం చేతులు కలపడం విశేషం. బీఆర్ఎస్ కు చెందిన నలుగురు కౌన్సిలర్లు బీజేపీ అభ్యర్థి అంకం మౌనికకు మద్దతు తెలప డంతో, ఆమెకు అవసరమైన మెజారిటీ లభించి ంది. దీంతో ఎన్నికల అధికారులు అంకం మౌనికను చైర్‌పర్సన్‌గా అధికారికంగా ప్రకటించారు.

### పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి

# ఒక న్యాయమా



**హైదరాబాద్ :** పత్రికల్లో వార్తలు వచ్చినా, పేద రైతులు వెళ్లి దరఖాస్తులు ఇచ్చినా హైడ్రా కళ్లు మూసుకుం దంటే.. పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ..శని, ఆదివారాలు వస్తే పేదల ఇళ్లు కూలగొట్టే జీవో 99 హైడ్రా.. 7 వేల కోట్ల భూ కుంభకోణాన్ని ఎందుకు ఆపడం లేదు..? అని ప్రశ్నించారు.నేను చెరువులను కాపాడుతు న్నానని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాదర్‌గుల్ కబ్జాలు కనిపించడం లేదా..? ఆ 373 ఎకరాల్లో 17 ఎకరాల లచ్చమ్మ కుంట (ఖీూ), 6 ఎకరాల బఫర్ జోన్ ఉంది. ఆ చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్స్ అన్నీ ఈ కంపెనీలు ధ్వంసం చేశాయి. లచ్చమ్మ కుంట నిండితే అక్కడి నుంచి నాన్ చెరువు, మద్రివాని కుంట, రెడ్డి కుంట, సున్నం చెరువు, చివరకు ఇంజాపూర్ మాసం చెరువు వరకు నీళ్లు వెళ్తాయి. ఇంత జరుగుతున్నా హైడ్రా రంగనాథ్ కు ఎందుకు వినిపించడం లేదన్నారు. రేపు ఉదయం కల్లా హైడ్రా రంగనాథ్ అక్కడకు వెళ్లి చర్యలు తీసుకోకపోతే.. ఎమ్మెల్యేలతో కలిసి మా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే అక్కడికి వెళ్తాం. అంతేకాకుండా అక్కడ ఉన్న 80 నుంచి 100 ఎకరాల గుట్టలను 12 ఎకరాలు లింగమయ్య గుట్ట మినహా మిగతాదంతా మింగేశారు.

# యలమంచిలి తండా సర్పంచ్ బానోతు భద్రు నాయక్ ఆధ్వర్యం లో లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గం మరిపెడ మండల మాకుల తండా సమీపం లో ఉన్న మాకుల క్షేత్రం లో ఏప్రిల్ 15 న జరిగే బండ్లు తిరిగే కార్యక్రమ రోజున జరిగే లంబాడీల ఆత్మ గౌరవ సదస్సు పోస్టర్ ను యలమంచిలి తండా సర్పంచ్ బానోతు భద్రు నాయక్ ఆధ్వర్యం లో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని భావసంగ్ మహారాజ్ పేరును మాకుల క్షేత్రం లో విస్మరించడం తగదు అని తెలిపారు అలాగే మ్యారామా భవానీ పేరు మీద గత సంవత్సరం 2025 ఏప్రిల్ 9 న విగ్రహ ప్రతిష్ట చేసి ఒక ఏడాది కావస్తున్న ఇప్పటి వరకు శిలా ఫలకం ఏర్పాటు చేయకపోవడం శోచనీయం అని గుర్తు చేసారు ఎక్కడ బోర్డు లు కూడా ఏర్పాటు చేయకపోవడాన్ని తీవ్రముగా తప్పు పట్టారు. లంబాడీల అనేవాళ్ళు ఉన్న ప్రతి క్షేత్రం లో ఈ రోజు ఇదే తంతు నడుస్తుంది అని దీన్ని లంబాడీల రాజకీయ ప్రతినిధులు చూస్తూ చోద్యం చూస్తున్నారు మీరు జోక్యం చేసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తారు అని హెచ్చరించారు. ఇప్పటికీ అయిన జాతి కోసం,జాతి ఆనవాళ్ల కోసం ప్రత్యేక శ్రద్ధ మీరు చేయించాలి అని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్య క్రమం లో లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి బానోతు ప్రవీణ్ నాయక్, మరిపెడ మండల నాయకులు రాజేష్ నాయక్, నర్సింహుల పేట మండల అధ్యక్షులు బానోతు రాజేందర్ నాయక్, తండా నాయకులు, తండా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాజాత సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన

**మరిపెడ ఎస్సై కోటేశ్వరరావు**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో శనివారం రాత్రి కళాజాత ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు, డయల్ 100 సేవలు తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మరిపెడ ఎస్సై కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు ఇళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, గంజాయి వినియోగం, ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలు, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన చట్టాలపై.అవగాహన.కల్పించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే డయల్ 100కు సమాచారం అందించి, సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవిలే కలమ్మ వెంకన్న,ఉప సర్పంచ్ వెంకన్న, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ సునీత వీరన్న, పెదబోయిన శ్రీనివాస్ , శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, విజయ్ , బిక్షం, కానిస్టేబుళ్లు రవితేజ, గణేష్, స్వామి, కళాజాత బృంద సభ్యులు వడ్లకొండ సతీష్, మాదాసు తిరుపతి, మంద ప్రవీణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్‌తో ఉత్సాహం.వాకింగ్‌తో ఆరోగ్యం

**మరిపెడ ఎస్ఐ వీరభద్రరావు**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలో పోలీస్ శాఖ ప్రజలకు మరింత దగ్గర కావాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఎస్ఐ వీరభద్రరావు ఆదివారం ఉదయం రామకృష్ణ వెంచర్‌లో యువకులతో కలిసి క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. యువతతో కలిసిమెలిసి క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు సమాజంలో సానుకూల వాతావరణం నెలకొంటుందని ఆయన తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అంతకుముందు ఆర్కే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాసబత్తిని సతీష్ నేతృత్వంలో టీ-షర్ట్‌ల పంపిణీ ఎస్సై వీరభద్రరావు చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ నిత్య వాకింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ప్రతిరోజూ నడక వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, బరువు నియంత్రణలో ఉండటం, మధుమేహం మరియు రక్తపోటు నియంత్రణకు సహకరించడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. అలాగే మానసిక ఒత్తిడి తగ్గి ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి శుభాకాంక్షలు

**- డా. బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
మేడారం గ్రామ పంచాయతిలో భారత దేశ ఉపప్రధాని డా . బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి,కొబ్బరి కాయ కొట్టి, జయంతిని జరుపుకోవడం జరిగింది మేడారం సర్పంచ్ పీరీల భారతి - వెంకన్న మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త, రాజకీయవేత్త , భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటుగా వివిధ పదవులు నిర్వహించిన వ్యక్తి భారతదేశ ఉపప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 119 వ జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తూ మీ మేడారం సర్పంచ్ పీరిల భారతి - వెంకన్న ఈ కార్యక్రమంలో మేడారం , రెడ్డి గూడెం గ్రామం పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి అకాల మరణం ఏఐటీయూసీ కి తీరనిలోటు

**ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు సింగ్ నరసింహారావు ?సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా**





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి**
:అశ్వాపురం మండలం గౌతమీనగర్ కాలనీకి చెందిన ఏఐటీయూసీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు ముల్కురి వెంకట్ రెడ్డి గారు మరణించిన విషయం తెలుసుకుని ఈ రోజు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి శ్వేత అరుణ పతాకం కప్పి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి జీవితం అంతా ఉద్యోగాల హక్కుల కోసం కార్మిక ఆయన అనేక పోరాటాలు చేశారని, కరోనా కష్టకాలంలో అశ్వాపురం మండలంలో విఐపిసి ఆధ్వర్యంలో 3000 కుటుంబాలకు ఆహార పదార్థాలు పంపిణీలో కీలక పాత్ర పోషించిన ఆయన ఇలా అకాల మరణం చెందటం చాలా బాధాకరమని వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని వారు అన్నారు, అనంతరం సిపిఐ మండల కార్యదర్శి అయినటువంటి అనంతనేని సురేష్ గారి పెద్దమ్మ అనంతనేని విష్ణు ప్రియ గారి శనివారం సాయంత్రం మరణించడం జరిగింది ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సైరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కమటం వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐటీయూసీ అశ్వాపురం మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్, ఏఐటీయూసీ మండలం నాయకులు మేలాపుర సురేందర్ రెడ్డి, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, మల్లెబోయిన లింగయ్య, దండి నాగేష్, తదితరులు పాల్గొన్నారు,

# భారత మాజీ ఉపప్రదాని ప్రముఖ సంఘ సంస్కర్త దళిత దిగ్గజం బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి శుభాకాంక్షలు

**అణగారిన వర్గాల కోసం ఆయన జీవితమంతా పోరాడి సాధించి పెట్టారు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఏప్రిల్ 05:**బొబ్బిలి పాండు ఆధ్వర్యంలో జజ్జీవన్ రామ్ జయంతి వేడుక ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి నీ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న జరుపుకుంటారు. ఆయన 1908 ఏప్రిల్ 5న బీహార్‌లోని చాంద్వా గ్రామంలో జన్మించారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన, దళితుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన భారతదేశం ఆయన జయంతి ని సమతా దివస్" సమానత్వ దినోత్సవంగా గౌరవిస్తుంది. ఆయన నను బాబూజీ.అనికూడా పిలుస్తారు .ఆయన రాజకీయ ప్రస్థానం: 1936 నుండి 1986 వరకు సుమారు 50 ఏళ్లపాటు నిరంతర పార్లమెంటరీ సేవ చేసి ప్రపంచ రికార్డు సృష్టించారు.ప్రభుత్వ పదవులు: భారత రక్షణ మంత్రిగా (1971 యుద్ధ సమయంలో) మరియు ఉప ప్రధాన మంత్రిగా సేవలు అందించారు. సేవలు: 1935లో 'ఆల్-ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్' స్థాపనలో కీలక పాత్ర పోషించి, అణగారిన వర్గాల కోసం పోరాడారు. ఈ కార్యక్రమంలోకల్లేపల్లి బాలరాజ్,భూషణ్, విష్ణు, మహేందర్,శ్రీను,చింతకాయల రవి, శ్రీశైలం,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పానుగోతు పంతుల్య నాయక్.దశదిన కార్యక్రమానికి హాజరైనా

**డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్.జాటోతు.రాంచంద్రునాయక్-ప్రమీల**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని లోక్యా తండాలో మాజి సర్పంచ్ పానుగోతు రాంలాల్ అన్న పానుగోతు పంతుల్య నాయక్.దశదిన కార్యక్రమానికి ఆదివారం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్.జాటోతు.రాంచంద్రునాయక్-ప్రమీల దంపతులతో కలసి హాజరై, పంతుల్య చిత్రపటానికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి.మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి.వార్డు కౌన్సిలర్లు.మెరుగు రాము.పానుగోతు రాములు.జియో రమేష్.పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు.రవి నాయక్.టౌన్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ అలువాల ఉపేందర్ ప్రజాపతి గంధసిరి భిక్షపతి.పానుగోతు లక్ష్మిపతి.బోడ రవి.చెన్నూరు మహేష్.బోర గంగయ్య తదితరులు పాల్గొన్నారు

# మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న గోపాలపురం ఉపసర్పంచ్ , కేయూ జేఏసీ నాయకులు



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు ఇష్టమైన పసుపు కుంకుమ బంగారం ( బెల్లం ) కొబ్బరికాయలు చీరె సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించిన గోపాలపురం ఉప సర్పంచ్ ఏక్ అనీల్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు దుప్పటి కిషోర్ దుబ్బటి సుభాష్ కాడపాక రాజేందర్ ఏక్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనలో భాగస్వామి అవుదాం.

**-బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల లో కె వి పి ఎస్ జిల్లా నేతజిన్నా లచ్చన్న**



**నమస్తే భారత్:-మరిపెడ**
మహనీయుల ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని వారి ఆశయాల అమలు కోసం ఉద్యమించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్ ) మహబూబాద్ జిల్లా నేత జిన్న లచ్చన్న అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలోని వెంకంపాడు గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి జరిగింది. ఈ సభకు కెవిపిఎస్ మాజీ అధ్యక్షుడు తప్పట్ల విజయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లచ్చన్న మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం కోసం కుల నిర్మూలన అమలు చేయాలని కోరుతూ చట్టసభలలో పోరాడిన గొప్ప వ్యక్తి జగ్జీవన్ రావు అన్నారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని ఎన్నో సంవత్సరాలుగా సామాజిక సంఘాలు పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అట్లాగే ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను, 14న భారత రాజ్యాంగ నిర్మాత బడుగుల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలలో పార్టీలకు అతీతంగా సామాజిక ఉద్యమకారులు, సంఘ సేవకులు స్వచ్ఛంద సంస్థలు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పట్లు ఎల్లయ్య, తప్పట్ల వెంకన్న, మందుల చింటూ, పాల్వా ఎల్లయ్య, తప్పట్ల పాపయ్య, రామలింగం, ముత్తు లింగయ్య, పండు, సుజాత, మల్లమ్మ, వెంకటమ్మ, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జరుపుల జామిరీ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించినా

**మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని, జరుపుల తండా కి చెందిన.. జరుపుల జామిరీ ఇటీవల స్వర్గస్తులవంగా వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను.పరామర్శించిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంట గ్రామ సర్పంచ్ జరుపుల పద్మ బి బద్రు, రాములు, టీచర్ వినోద్, సంతోష్, సాయి, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు

## అస్సాం, బెంగాల్‌లో బీజేపీదే గెలుపు.. గడ్కరి ధీమా

**న్యూఢిల్లీ:** త్వరలో జరుగనున్న అస్సాం పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిఅన్నారు. సమ్మిళిత అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, మతపరమైన ఏ గ్రూపులకు వ్యతిరేకం కాదని చెప్పారు. మైనారిటీలు, ఎస్ఐఆర్‌పై..

మైనా రిటీలు, ఎస్ఐఆర్‌పై కేంద్రంలోని బీజేపీ వైఖ రిపై ఒక ఇంటర్వ్యూలో ఆయన మాటాడుతూ, సమ్మళిత అభివృద్ధే బీజేపీ విధానమని అన్నారు. ప్రగతి, ఐక్యతకు కట్టుబడి పార్టీ పనిచేస్తోందని, మతపరమైన ఏ గ్రూపులకు వ్యతిరేకం కాదని చెప్పారు. ఎస్ఐఆర్ వంటి అంశాల విషయంలో దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటుందని తెలిపారు. 'అస్సాం, బెంగాల్‌లో మేము గెలుస్తామనే గట్టి నమ్మకం నాకు ఒది. ఏదో ఒక మతాన్ని కాకుండా అందర్నీ కలుపుకుని వెళ్లడమే బీజేపీ విధానం.



చొరబాటుదారులను మేము వ్యతిరేకిస్తామే కానీ ముస్లింలకు వ్యతిరేకం కాదు' అని గడ్కరి వివరణ ఇచ్చారు.పార్టీ ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి అనేదే ప్రధాన అంశమని, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధికి కట్టుబడి పార్టీ పని చేస్తోందని గడ్కరి చెప్పారు. మౌలిక వసతుల కల్పనలో ప్రధానంగా పెట్టుబడులు పెడు తునామని, మరిన్ని ప్రాజెక్టులకు కూడా ప్లానిం గ్ చేస్తున్నామని తెలిపారు. అస్సాం సహా ఈశాన్య ప్రాంతాల్లో రూ.5 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలు చేస్తున్నామని, రూ.1.5 లక్షల కోట్ల విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో రూ.1.5 నుంచి రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయని, అదనంగా మరో రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. రోడ్లు, హైవేలు, లాజిస్టిక్ వంటి సదుపాయాలతో కనెక్టివిటీ పెరిగి, ఆయా ప్రాం తాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు. ఈ శాన్య ప్రాంతాలు దీర్ఘకాలంగా ఎదుర్కొ ంటున్న సవాళ్లకు ఇదే పరిష్కారమని అనా న్నరు.చొరబాట్లపై..అక్రమ చొరబాట్లకు తమ పార్టీ వ్యతిరేకమని, ఏ నిర్దిష్ట మతానికి కాదని గడ్కరి స్పష్టం చేశారు. అక్రమ చొరబాట్లను అడ్డుకోకుంటే దేశం ఒక ధర్మశాలగా మారుతుందని గడ్కరి హెచ్చరిఁచారు. పశ్చిమబెంగాల్‌లో రాజకీయ మార్పు కోరు తూ ప్రజల చెప్పారు.

## ప్రాణం తీసిన చేప.. యువకుడు నోటిలో పెట్టుకోగానే..

**భువనేశ్వర్, ఏప్రిల్ 5:** చేప కారణంగా ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన ఒడిశాలో శుక్రవారం చోటుచేసుకుంది. ఆ వివరాల్లోకి వెళితే.. మయుర్‌భంజ్ జిల్లాలోని దిగి గ్రామానికి చెందిన అభినాశ్ బిజులీ శుక్రవారం చేపలు పట్టడానికి ఊరి బయట ఉన్న చెరువు దగ్గరకు వెళ్లాడు. ఈ నేపథ్యంలోనే అతడికి ఇండియన్ కోయ్ జాతికి చెందిన చేప చిక్కింది. చేప తప్పించుకోకుండా ఉండటానికి దాన్ని నోట్లో పెట్టుకున్నాడు. అయితే, ఆ చేప గొంతులోకి దూరింది. దీంతో అభినాశ్ ఊపిరి తీసుకోవటంలో తీవ్ర ఆటంకం ఏర్పడింది. అతడు ఎంత ప్రయత్నించినా చేప బయటకు రాలేదు. ఊపిరి తీసుకోవటానికి విశ్వ ప్రయత్నాలు చేశాడు. అయినా అతడి వల్ల కాలేదు. కుటుంబసభ్యులు అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ



అభినాశ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటనపై అభినాశ్ మేనమామ మాట్లాడుతూ.. 'కావ్ చేప ప్రమాదవశాత్తు మా అల్లుడి గొంతులో ఇరుక్కుపోయింది. అతడిని మేము బంగిరిపోసి మెడికల్ ఆస్పత్రికి తీసుకెళ్లాము. అక్కడి డాక్టర్ మాతో ఎంతో దురుసుగా ప్రవర్తించాడు. అభినాశ్‌కు వైద్యం చేయకుండానే వేరే ఆస్పత్రికి తీసుకెళ్లమన్నాడు' అని చెప్పుకొచ్చాడు.మరో ఘటనలో..గత నెలలో ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగో లులో చేపలు పట్టడానికి వెళ్లిన సుబ్రహ్మణ్యం అనే మత్స్యకారుడి గొంతులో చేప ఇరుక్కుంది. వలను నోటితో పట్టుకుని చేపలను వేరు చేస్తున్న సమయంలో ఓ చేప సుబ్రహ్మణ్యం నోటిలోకి జంప్ చేసింది. గొంతులోకి వెళ్లి ఇరుక్కుపోయింది. సుబ్రహ్మణ్యం ఊపిరి ఆడక అల్లాడిపోయాడు. కుటుంబ సభ్యులు అతడిని ఒంగోలులోని జీజీహెచ్‌లో చేర్పించారు. ఈఎన్‌టీ విభాగానికి చెందిన డాక్టర్ ప్రభాకర్ నేతృత్వంలోని వైద్య బృందం సర్జరీ చేసి విజయవంతంగా
చేపను గొంతునుంచి బయటకు తీసింది.

## పొలంలో కూలిన యూఏవీ.. తర్వాత ఏం జరిగిందంటే

**లక్నో:** మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ)ను పరీక్షించేందుకు ఎగురవేశారు. అయితే సాంకేతిక సమస్యల వల్ల ఒక పొలంలో అది కూలిపోయింది. గమనించిన స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కూలిన యూఏవీ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 3న సాయంత్రం వేళ లాట్ ఏరోస్పేస్ సంస్థ తయారు చేసిన మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ) నమూనాను సఫాయ్ ఎయిర్‌స్ట్రిప్ నుంచి



పరీక్షించారు. సాంకేతిక సమస్య వల్ల అదుపు తప్పిన అది నంద్‌పూర్ గ్రామం సమీపంలోని పొలంలో కూలిపోయింది.కాగా, దీనిని గమనించిన స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కూలిన యూఏవీ గురించి పోలీసులకు సమాచారం అందిం చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. అగ్నిమాపక దళం సహాయంతో యూఏవీ శకలాలను సేకరించారు.మరోవైపు యూఏవీ నమూనాను పరీక్షించడానికి సఫాయ్ ఎయి ర్‌స్ట్రిప్ వినియోగం కోసం లాట్ ఏరోస్పేస్ సంస్థ ముందస్తు అనుమతి తీసుకున్నదని అద నపు జిల్లా మేజిస్ట్రేట్ అభినవ్ రంజన్ శ్రీవాస్తవ తెలిపారు.

## కోల్‌కతానూ కొట్టగలం.. పాక్ విదేశాంగ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు..

**కోల్‌కతా:**భవిష్యత్తులో భారత్ తమపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను కూడా లక్ష్యంగా చేసుకుంటామని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఇటీవల భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇరాన్ యుద్ధాన్ని సాకుగా తీసుకుని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. రాజ్‌నాథ్ వ్యాఖ్యలపై తాజాగా పాకిస్థాన్ మంత్రి స్పందించారు.తన స్వస్థలమైన సియాల్‌కోట్‌లో ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడారు. 'భవిష్యత్తులో భారత్ మాపై దాడులకు పాల్పడితే.. కోల్‌కతాను లక్ష్యంగా



చేసుకుంటాం. మేం చేసే ప్రతి దాడిని కోల్‌కతా వరకు తీసుకెళ్తాం. ఎక్కడో ఒక చోట కొందరి మృతదేహాలను పడేసి.. వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా బూటకపు ఆపరేషన్లు చేయడం భారత్‌కు అలవాటు' అంటూ ఖవాజా పేర్కొన్నారు. అయితే ఆయన తన వాదనలకు బలం చేకూర్చేలా ఎలాంటి ఆధారాలనూ చూపించలేకపోయారు గతేడాది ఏప్రిల్ నెలలో ఉగ్రవాదులు పెహల్గామ్‌లో అత్యంత హేయమైన ఘాతుకానికి పాల్పడ్డారు పర్యాటకుల మతం తెలుసుకుని మరీ కాల్పులు జరిపారు. ఈ ఘటన జరిగి దాదాపు ఏడాది కావస్తున్న సమయంలో తాజాగా రాజ్‌నాథ్ స్పందించారు. 'పహల్గామ్‌లో ఉగ్రవాదులు మతం ఆధారంగా ప్రజలను లక్ష్యంగా చేసుకుని దాడి చేశారు. ఈ దాడి కేవలం భారతదేశంపైనే కాదు, దేశ సామాజిక ఐక్యత, సామాజిక వ్యవస్థపై కూడా జరిగింది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## కర్ణాటకలో ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయిన కేరళ యువతి.. నాలుగు రోజులైనా దొరకని ఆచూకీ

**కర్ణాటక:** కేరళ నుంచి వచ్చిన ఒక పర్యాటకురాలు కర్ణాటకలో ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయింది. నాలుగు రోజులైనా ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె కోసం కర్ణాటక ప్రభుత్వం గాలింపు చర్య లు చేపట్టింది. కేరళకు చెందిన జీఎస్ శరణ్య అనే 36 ఏళ్ల ఐటీ ప్రొఫెషనల్ కర్ణాటకకు సోలో ట్రిప్ కోసం వచ్చింది. కర్ణాటకలోని కొడుగు జిల్లాలోని కక్కాబే అనే గ్రామంలో ఉన్న ఒక ప్రైవేటు హోం స్టేలో ఉంది. ఆ తర్వాత ఏప్రిల్ 2న తడియాండమోల్ అనే అటవీ ప్రాంతానికి ట్రెక్కింగ్ కోసం వెళ్లింది. ఈ సందర్భంగా అక్కడ అటవీ అధికారుల వద్ద రిజిష్టర్ చేసుకుంది.ఈ ప్రాంతంలో ఏనుగులు ఎక్కువగా ఉంటాయని, సాయంత్రంకల్లా తిరిగి రావాలని అధికారులు ఆమెకు సూచించారు. మరో 10 మంది బృందంతో కలిసి వెళ్లి తిరిగి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె పేరు, వివరాలు నమోదు చేసుకుని అనుమతించారు. సాయంత్రం ఆమె మినహా అందరూ తిరిగొచ్చారు. దీంతో శరణ్య మిస్ అయినట్లు గుర్తించారు. దీంతో వెంటనే స్థానిక పోలీసులు, అటవీ అధికారులు గాలింపు చర్యలు ప్రారంభించారు. పోలీసులు, అటవీ అధికారులు, యాంటీ నక్సల్స్ ఫోర్స్ కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఆమెను వెతికేందుకు డ్రోన్లు కూడా వాడుతున్నారు. నాలుగు రోజులైనా శరణ్య ఆచూకీ దొరకలేదు. ఈ అంశంపై కేరళ



సీఎం పినరయి విజయన్.. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాశారు. వ్యక్తిగతంగా పర్యవేక్షించి, శరణ్యను గుర్తిం చాలని లేఖలో కోరారు. దీంతో సిద్ధరామయ్య కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకు ఆదేశాలు జారీ చేశారు. శరణ్యను వెతకాల్సిందిగా సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి ఈశ్వర్ ఇందుకోసం ప్రత్యేక బృందాల్ని నియమించినట్లు తెలిపారు.డ్రోన్లు, అదనపు సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు. మరోవైపు శరణ్య తప్పిపోవడంపై ఒక ప్రచారం జరుగుతోంది. శరణ్య, అడవిలోకి ఒంటరిగా వెళ్లిందని ప్రచారం మొదలైంది. కానీ, దీన్ని అక్కడి అటవీ అధికారులు ఖండించారు. తాము శరణ్యను ఇతర బృందంతో కలిసి వెళ్లాలని సూచించామని చెప్పారు. అలాగే, ఇతర బృంద సభ్యులకు మధ్యలో ఆమె కలిసినట్లు కూడా వెల్లడించారు.

## భార్యను హత్య చేసి.. మృతదేహం పక్కనే రెండు రోజులు నిద్రించిన వ్యక్తి


**భోపాల్:** ఆహారం విషయంలో గొడవ నేపథ్యంలో ఒక వ్యక్తి తన రెండో భార్యను కొట్టి చంపాడు. ఆ తర్వాత ఇద్దరు పిల్లలతో కలిసి రెండు రోజుల పాటు ఆ ఇంట్లో ఉన్నాడు. భార్య మృతదేహం పక్కనే మంచంపై నిద్రించాడు. మధ్యప్రదేశ్‌లోని ఖర్‌గోన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 38 ఏళ్ల జగదీష్ దాబర్ తన మొదటి భార్య, నలుగురు పిల్లలను వదిలేశాడు. ఆ తర్వాత మరదలు అయిన 25 ఏళ్ల రీమాబాయిని రెండో పెళ్లి చేసుకున్నాడు. మూడు, నాలుగు సంవత్సరాల వయస్సున్న ఇద్దరు పిల్లలు వారికి ఉన్నారు.కాగా, చిన్న చిన్న విషయాలపై జగదీష్, రీమాబాయి తరచుగా గొడవపడేవారు. ఈ నేపథ్యంలో రాత్రి వేళ ఆహారం విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి గురైన జగదీష్ కర్రతో



రీమాబాయిని దారుణంగా కొట్టాడు. తీవ్ర గాయాలు కావడంతో అధిక రక్తస్రావం వల్ల ఆమె అక్కడికక్కడే మరణించింది.మరోవైపు భార్యను హత్య చేసిన జగదీష్ పోలీసులకు సమాచారం ఇవ్వలేదు. ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి ఆ గదిలోనే రెండు రోజులపాటు ఉన్నాడు. భార్య మృతదేహం ఉన్న మంచంపైనే నిద్రించాడు. జగదీష్ తండ్రి ఇచ్చాడు.

## బ్లాక్‌బాక్స్ డాటా రిలీజ్ చేయండి.. ప్రధానికి విమాన ప్రమాద మృతుల కుటుంబాల లేఖ

**అహ్మదాబాద్ :**గత ఏడాది జరిగిన అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ప్రపంచాన్ని కలచి వేసింది. ఈ ఘటనలో విమానంలోని 241 మంది ప్రయాణికులు, సిబ్బంది సహా మరో 19 మంది మరణించారు. ఈ ఘటనలో మరణ ించిన వారి కుటుంబ సభ్యులు తాజాగా ప్రధాని మోదీకి లేఖ రాశారు. విమానంలోని బ్లాక్ బాక్స్ డాటాను విడుదల చేయాలని లేఖలో కోరారు. విమాన ప్రమాదంలో మరణించిన వారిలో గుజరాత్‌కు చెందిన 30 మంది మృతుల కుటుంబ సభ్యులు శనివారం అహ్మదాబాద్‌లో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా విమాన ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవాలని నిర్ణయించారు. దీనికోసం ఇంకా వెల్లడికాని సీవీఆర్, బ్లాక్‌బాక్స్ డాటాను విడుదల



చేయాలని కోరుతూ ప్రధాన మంత్రి మోదీకి లేఖ రాశారు. అలాగే, లేఖకు సంబంధించిన కాపీల్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ), డీజీసీఏ, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌కు పంపారు. విమాన ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలుసుకోవాలి అనుకుంటున్నామని, ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తిందా అనే విషయం తమకు తెలియాలని కోరుకుంటున్నామని లేఖలో పేర్కొన్నారు. అలాగే, బ్లాక్‌బాక్స్‌లోని సమాచారం బహిరంగంగా వెల్లడించడం వీలుకాకపోతే, తమకు వ్యక్తిగతంగా అందజేసినా చాలని లేఖలో పేర్కొన్నారు. మరోవైపు మృతులకు సంబంధించిన కొన్ని సామగ్రి అందించడంలో విమానయాన సంస్థ విఫలమైందని బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయంలో సంస్థ నుంచి సరైన సహకారం లేదని విమర్శించాయి.

ఈ ప్రమాదంపై ఇప్పటికే ఏఏఐబీ విచారణ జరుపుతోంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నివేదికను గత జూలైలో విడుదల చేసింది. పూర్తిస్థాయి నివేదికను వచ్చే జూన్‌లో విడుదల చేయబోతుంది. గత ఏడాది జూన్ 12న ఈ ఘటన జరిగింది.

## విమానంలో బాంబు బెదిరింపు నోట్.. బెంగళూరు-ఢిల్లీ విమానాన్ని ఖాళీ చేయించిన అధికారులు

**బెంగళూరు:**టీవలి కాలంలో విమానాలకు బాంబు బెదిరి ంపులు ఎక్కువగా వస్తున్నాయి. దీంతో విమా నాల రాకపోకలు, ప్రయాణాలకు ఆటంకం కలుగుతోంది. తాజాగా బెంగళూరు-ఢిల్లీ విమానానికి కూడా బాంబు బెదిరింపు వచ్చింది. ఇండిగో సంస్థకు చెందిన విమానానికి ఇలాగే బాంబు బెదిరింపు వచ్చింది. ఈ విమానం శనివారం సాయంత్రం బెంగళూరులోని కెంపె గౌడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయల్దేరాల్సి ఉంది.కొద్దిసేపట్లో విమానం టేకాఫ్ కావాలి. అప్పటికే ప్రయా ణికులంతా విమానంలో కూర్చుని ఉన్నారు. ఇదే సమయంలో విమానలోని వాష్ రూమ్‌లో ఒక టిష్యూ పేపర్‌పై బాంబు బెదిరింపు నోట్ కనిపిం చింది. ఈ విమానంలో పేలుడు పదార్థం ఉందని ఆ




నోట్‌లో ఉన్నట్లు ఒక ప్రయాణికుడు గమనించాడు. ఈ విషయాన్ని విమానం సిబ్బందికి తెలిపాడు. దీంతో పైలట్లు ఈ విషయాన్ని ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్)కు చెప్పారు. సమాచారం అందుకున్న అధికారులు, భద్రతా సిబ్బందితో వచ్చి ప్రయాణికుల్ని విమానం నుంచి దింపి వేశారు. ప్రయాణికులు సహా విమానం అంతా అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి బాంబు లేదని తేల్చారు.ఇదంతా అబద్ధమే అని వెల్లడించారు. అనంతరం ప్రయాణికులు విమానంలో తిరిగి ఎక్కారు. తర్వాత విమానం ఢిల్లీ బయల్దేరింది. ఢిల్లీకి విమానం సురక్షితంగా చేరుకుంది. అయితే, ఈ బెదిరింపు నోట్‌పై అధికారులు విచారణ జరుపుతున్నారు.
ఇటీవల ఇలా, అనవసర బెదిరి ంపులకు పాల్పడిన మైసూరుకు చెందిన ఒక వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. అతడు ఇప్పటివరకు 1,100 బాంబు గుర్తించారు.

## పెళ్లి ప్రయాణంలో కొత్త ట్రెండ్.. రైలు కోచ్‌ని బుక్ చేసిన కుటుంబం..



**న్యూఢిల్లీ :**భారతీయ వివాహాలంటేనే అట్టహాసాలు, హంగులు, ఆర్భాటాలు. సాధారణంగా పెళ్లి బృందం వెళ్లడానికి బస్సులు లేదా కార్లు బుక్ చేయడం చూస్తుంటాం. కానీ, ఒక కుటుంబం ఏకంగా ఇండియన్ రైల్వేస్‌లో ఒక పూర్తి కోచ్‌నే బుక్ చేసి, తమ పెళ్లి ప్రయాణాన్ని అత్యంత సందడిగా మార్చుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వైరల్ అవుతున్న వీడియోలో.. అతిథులను ఆహ్వా నిస్తూ ఒక పోస్టర్, కోచ్ నేమ్‌ప్లేట్‌కు దండ కట్టడం చూడవచ్చు. అలాగే, కోచ్‌ను పూలతో అలంకరించి, బంధువు లం దరూ పాటలు పాడు తూ, డ్యాన్సలు చేస్తూ సం దడి చేసున్నారు. వధువు కేక్ కట్ చేస్తుండగా, కుటుంబమంతా ఆమె చుట్టూ చేరి కేరింతలు కొడుతూ కనిపిస్తారు. ఒక టికెట్ కలెక్టర్ బంధువులను దాటుకుంటూ తన పని తాను చేసుకుంటూ, ఆ గందరగోళంలో కూడా చిరునవ్వులతో కలిసిపోతూ కనిపిస్తాడు. ఎటువంటి బయటి వ్యక్తుల ఇబ్బంది లేకుండా, కేవలం తమ బంధు మిత్రులతోనే కలిసి ప్రయాణిస్తుండటం ఈ వీడియో ప్రత్యేకత. రైల్వే శాఖ అందించే 'ఫుల్ టారిఫ్ రేట్' పథకం కింద వీరు ఈ సౌకర్యాన్ని పొందినట్లు తెలుస్తోంది.
ఈ వీడియోపై సోషల్ లుగా స్పందిస్తున్నారు.

## నిన్న గ్రీన్ శాన్వి, ఇవాళ గ్రీన్ ఆశా.. 'హర్మూజ్' దాటిన భారత 9వ ఎల్పీజీ నౌక

**న్యూఢిల్లీ :**పశ్చిమాసియా తీవ్ర ఉద్రిక్తతలు కొనసా గుతు న్నప్పటికీ కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా భారత నౌకల రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. తాజాగా 'గ్రీన్ ఆశా' అనే భారత ఎల్పీజీ నౌక హర్మూజ్ జలసంధిని సురక్షి తంగా దాటింది. శనివారం గ్రీన్ శాన్వి ఈ జలసంధిని, దాటగా ఇవాళ గ్రీన్ ఆశా దాటింది. గ్రీన్ శాన్వి హర్మూజ్‌ను దాటిన 8వ భారత నౌక కాగా, గ్రీన్ ఆశా 9వ భారత నౌక కావడం గమనార్హం. పశ్చిమాసియాలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి హర్మూజ్ జలసంధి గుండా నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకుంటోంది. భారత్ సహా కొన్ని మిత్రదేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నది.కాగా ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఇరాన్ హర్మూజ్ జలసంధిపై పట్టు బిగించింది. దాంతో పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన ఈ మార్గంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. అయినప్పటికీ ఇంధన అవసరాల దృష్ట్యా భారత్ ఈ మార్గంపైనే ఆధార పడుతోంది. గ్రీన్ ఆశా కంటే ముందు కూడా అనేక భారత నౌకలు ఈ ప్రాంతాన్ని




విజయవంతంగా దాటాయి. బీడబ్ల్యూ టైర్, బీడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సుమారు 94,000 టన్నుల కార్గోను రవాణా చేశాయి.మార్చి నెలలో ఎంటీ శివాలిక్, ఎంటీ నందాదేవి అనే ట్యాంకర్లు 92,700 టన్నుల ఎల్పీజీని గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేర్చాయి. వీటితో పాటు ముడి చమురు, ఇతర ఇంధనాలను కూడా భారత నౌకలు రవాణా చేస్తున్నాయి. 'జగ్ లాడ్కి' అనే ఆయిల్ ట్యాంకర్ యూఏఈ నుంచి 80,000 టన్నుల ముడి చమురును ముంద్రా పోర్టుకు తీసుకురాగా, 'జగ్ ప్రకాశ్' నౌక ఒమన్ నుంచి ఆఫ్రికా మార్కెట్లకు గ్యాసోలిన్‌ను చేరవేసింది. దేశీయ ఇంధన భద్రత కోసం
ఈ ప్రమాదకర మార్గంలో ప్రయాణం తప్పడం లేదని ప్రస్తుత పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది : ఏపీ మంత్రుల తీవ్ర విమర్శలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్ధసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని పార్ధసారథి వ్యాఖ్యానించారు. విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్ధసారథి మీడియాతో మాట్లాడుతూ.. తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదని, కానీ జగన్‌ను చూస్తే ఆయనే గుర్తుకొస్తున్నారని చెప్పారు .మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారని పార్ధసారథి విమర్శించారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణివల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతిపైన, అమరావతిపైన జగన్‌కు ఎందుకంత కక్ష..? అని ప్రశ్నించారు.జగన్ మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన చెప్పారు.



# నెల్లూరు జిల్లాలో పెను ప్రమాదం.. తప్పిన భారీ ప్రాణనష్టం

**సంగం, ఏప్రిల్ 5:** నెల్లూరు జిల్లా సంగం సమీపంలోని బీరాపేరు బ్రిడ్జిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం.. ప్రయాణికులను భయాందోళనకు గురిచేసింది. అతి వేగంగా వచ్చిన సిమెంట్ ట్యాంకర్ (లారీ) వరుసగా వాహనాలను ఢీ కొట్టడంతో జాతీయ రహదారిపై ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ ప్రమాదంతో గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బీరాపేరు బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, ట్రాక్టర్, ఒక బైక్‌ను వెనుక నుంచి వచ్చిన సిమెంట్ ట్యాంకర్ వేగంగా ఢీ కొట్టింది. ఈ ధాటికి బైక్ నేరుగా బస్సు కిందకు దూసుకుపోయింది. బైక్ బస్సు కింద ఇరుక్కుపోయినప్పటికీ, బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి బ్రేకులు వేయడంతో పెను ప్రమాదం తప్పింది. బైక్ పై ఉన్న వ్యక్తికి




గాయాలయ్యాయి. బస్సులోని ప్రయాణికులకు ఏ ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుతో జాతీయ రహదారిపై వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.

# శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర విషాదం.. పిడుగుపాటుకు తల్లీకుమార్తె మృతి..



**శ్రీకాకుళం:** జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. మందస మండలం బి.కేసుపురంలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. గ్రామానికి చెందిన తల్లీకూతురు మడియ కృష్ణవేణి(35), మడియ యోగేశ్వరి(15) ఇవాళ(ఆదివారం) వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. పనులు చేస్తుండగా ఒక్కసారిగా మేఘాలు అలుముకున్నాయి. భారీ వర్షం మట్నదలైంది. దీంతో తల్లీకూతురు ఇద్దరూ అక్కడే ఉన్న ఓ చెట్టు కిందకు పరుగులు తీశారు. అప్పటికే ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తోంది. ఎటూ వెళ్లలేక వారిద్దరూ ఆ చెట్టు కిందే ఉండిపోయారు.

అయితే, ఒక్కసారిగా పెద్ద శబ్దంతో భారీ పిడుగు పడడంతో కృష్ణవేణి, యోగేశ్వరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇది గమనించిన పక్క చేనులో పనికి వచ్చిన వ్యవసాయ కూలీలు హుటాహుటిన వారి వద్దకు పరుగులు తీశారు. బాధితులిద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే వారు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. బంధువులు, గ్రామస్థులు సైతం కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం.. ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్ పరిశ్రమపై భారం

**అమరావతి:** ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల పైన పడుతుంది. ముఖ్యంగా హాస్పిటాలిటీ పైన, టూరిజం పైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు నేపథ్యంలో ఆందోళన వ్యక్తం చేస్తోంది.తీవ్ర ఖర్చు, ఒత్తిడిని ఎదుర్కొంటున్న హోటల్ పరిశ్రమ ప్రస్తుతం గ్లోబల్ స్థాయిలో ఇంధన ధరలు పెరగడం వల్ల పరిశ్రమ తీవ్ర ఖర్చు , ఒత్తిడిని ఎదుర్కొంటోందని పేర్కొంది. ఇంధన వ్యయాల పెరుగుదల, హోటల్ కార్యకలాపాలు పలు అంశాలపై నేరుగా




ప్రభావం చూపుతుందని వెల్లడించింది. ముఖ్యంగా రవాణా, విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలు మరియు మొత్తం సేవల నిర్వహణ వ్యయాలు పెరిగాయని, దీనివల్ల స్టార్ హోటళ్లలో ఆపరేటింగ్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని పేర్కొంది.ప్రధానంగా ఎల్పీజీ సరఫరా అస్థిరత మరియు ధరల పెరుగుదల తీవ్రమైన సమస్యగా మారిందని ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ వెల్లడించింది. పలు హోటళ్లు సిలిండర్ రీఫిల్ ఆలస్యం మరియు సరఫరా లోపాలను ఎదుర్కొంటున్నాయని, దీనివల్ల వంటగది పనితీరు మరియు ఆహార తయారీ ప్రభావితమవుతోందని పేర్కొంది .

మెనూ ధరల భారాన్ని పూర్తిగా వినియోగదారుల పైన వేయలేక పోతున్న హోటల్స్ ఈ పరిస్థితుల్లో హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను అన్వేషించాల్సి వస్తోంది. కుకింగ్ ఆయిల్, రవాణా ఖర్చులు మరియు ఇతర అవసరమైన వస్తువుల ధరలు పెరగడం వల్ల మెనూ ధరలను 20–30% వరకు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికీ, వినియోగదారుల సంతృప్తి మరియు సేవా ప్రమాణాలను నిలబెట్టడానికి హోటళ్లు కొంతభాగాన్ని స్వయంగా భరించే ప్రయత్నం చేస్తున్నాయని వెల్లడించింది. హోటల్స్ లాభాల పైన తీవ్ర ప్రభావం చూపుతున్న ఖర్చుల పెరుగుదలనిరంతర ఖర్చు పెరుగుదల లాభాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపింది.ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు హోటళ్లు పలు ఆపరేషనల్ చర్యలను చేపట్టాయి. వాటిలో వంటగది ప్రక్రియలను మెరుగుపరచడం, మెనూలను సరళీకరించడం, శక్తి చేపడుతున్నాయి.

# ఏపీ రాజధాని నిర్మాణ వ్యయంపై జగన్‌ది పచ్చి అబద్ధపు ప్రచారం : టీడీపీ ఎమ్మెల్యే కన్నా

**అమరావతి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని నిర్మాణ వ్యయంపై జగన్ ఉద్దేశపూర్వకంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విశాఖపట్నంలోని రుషికొండపై జగన్ విలాసాల కోసం నిర్మించిన ప్యాలెస్ ఖర్చుతో రాజధాని నిర్మాణ వ్యయాన్ని పోలుస్తూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఆంధ్రుల కోసం కడుతున్న రాజధానికి చదరపు అడుగుకి రూ.12,000 ఖర్చు అవుతున్నదని జగన్ అబద్ధాలు చెబుతున్నారని కన్నా విమర్శించారు. అలాంటప్పుడు తన విలాసాల కోసం కట్టిన రుషికొండ ప్యాలెస్‌కు అంత భారీ



ఖర్చు ఎందుకు చేశారని ప్రశ్నించారు. దీనికి జగన్ ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, రాజధాని విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.అమరావతి నిర్మాణానికి చదరపు పేర్కొన్నారు.

# పేర్ని నాని వ్యాఖ్యలపై ఏపీ జేఏసీ అమరావతి ఫైర్..


**అమరావతి:** వైసీపీ నేత పేర్ని నాని కృష్ణా జిల్లాలో రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులపై వ్యంగంగా, బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేయడంపై ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆయన వ్యాఖ్యల్ని ఖండించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటం, ప్రజలకు అత్యవసర సేవలు అందించడం, పాలనా వ్యవస్థను సమర్థంగా నడిపించడం వంటి అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, అధికారులపై ఇలాంటి అవమానకర, బెదిరింపు వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని తెలిపింది. చట్టం తెలిసిన మాజీ మంత్రిగా అలా మాట్లాడటం బాధాకరమంది.ప్రజా సేవలో నిమగ్నమై ఉన్న ఉద్యోగుల కుటుంబాలకే బెదిరింపులు వెళ్లే పరిస్థితి ఏర్పడటం అనేది కేవలం ఉద్యోగులను అవమానించడం మాత్రమే కాదు, వారి కుటుంబాల మనోభావాలను కూడా దెబ్బతీసేలా ఉందని జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగులు తప్పు చేస్తే చట్టం ప్రకారం, ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోమని ఉన్నతాధికారులను లేదా ప్రభుత్వాన్ని కోరడంలో ఎలాంటి అభ్యంతరం లేదని, అంతేకానీ ఈ




విధంగా ఉద్యోగుల ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా మీడియా ద్వారా ఉద్యోగులను అవమానకర, చులకన, బెదిరింపు ధోరణిలో మాట్లాడడం భావ్యం కాదని తెలిపారు.

ప్రజాప్రతినిధుల భాషకు బాధ్యత ఉండాలని, పదవులు చేపట్టినవారు, ముఖ్యంగా మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు పరిపక్వతతో, బాధ్యతతో, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా మాట్లాడాలని ఉద్యోగ సంఘాలు కోరాయి. ఇప్పటికైనా ఉద్యోగులు, అధికారులు పట్ల పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఒక సీనియర్ రాజకీయ ప్రతినిధిగా, ప్రభుత్వంలో ఒక మంత్రివర్యులుగా ఉందని సూచించాయి.

# తహశీల్దార్ నుంచి 50 లక్షలు కాజేసిన నకిలీ ఏసీబీ అధికారి.. ఐదేళ్ల తర్వాత అరెస్టు



**సత్యసాయి జిల్లా:** ఏసీబీ అధికారిగా నటించి తహశీల్దార్‌ను బురిడీ కొట్టించి రూ.50 లక్షలు కాజేసిన ఓ కేటుగాడిని పోలీసులు అరెస్టు చేశారు. గత ఐదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న మోసగాడినికి చివరకు సత్యసాయి జిల్లాలో అరెస్టు చేశారు.అసలేమైందంటే.. 2021లో అనంతపురం జిల్లా ముదిగబ్బులో తహశీల్దార్‌గా పనిచేస్తున్న అన్వర్ హుస్సేన్‌కు ఓ వ్యక్తి కాల్ చేశాడు. తాను ఏసీబీ అధికారిని అని నమ్మించాడు. అవినీతి కేసులు పెట్టిస్తానని భయపెట్టి రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించాడు. భయపడిపోయిన తహశీల్దార్ వెంటనే నకిలీ ఏసీబీ అధికారికి రూ.50 లక్షలు ఇచ్చాడు. డబ్బు చేతిలో పడగానే కాల్ చేసిన వ్యక్తి కనిపించకుండాపోయాడు. అప్పట్లోనే మోసపోయానని గ్రహించిన అన్వర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అనంతపురం జిల్లా కూడేరు మండలం కలగల్లు గ్రామానికి చెందిన ఎరుకల హనుమంతుగా గుర్తించారు అయితే గత ఐదేళ్లుగా హనుమంతు ఆచూకీ దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో పోలీసులు సాంకేతిక ఆధారాలు, గోప్య సమాచారంతో నిందితుడి కదలికలను కొంతకాలంగా గమనిస్తూ వస్తున్నారు.

ఈ క్రమంలో నిన్న అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# విజయవాడకు ప్రెస్టేజియస్ జజీరా ఫ్లైట్: కువైట్ డైరెక్ట్ విమానం,టైమింగ్స్

**విజయవాడ:** కువైట్ కు చెందిన ప్రతిష్ఠాత్మక జజీరా ఎయిర్‌వేస్ పౌర విమానయాన సంస్థ భారత్ లో తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడ సహా నలుగు నగరాలకు విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రానుంది. ఈ నాలుగు నగరాలకు కూడా జజీరా విమాన సర్వీసులు అందుబాటులోకి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తొలి విమానం ఈ నెల 13వ తేదీన ప్రారంభం కానుంది. దీంతో కువైట్, దమ్మామ్ వంటి నగరాలకు నేరుగా విమాన సర్వీసులు మొదలైనట్టవుతుంది.భారత్ లో తన ఫ్లైట్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ కువైట్‌కు నాలుగు కొత్త మార్గాలను ప్రారంభించబోతోంది జజీరా ఎయిర్ వేస్ సంస్థ. విజయవాడతో పాటు లక్నో, మధురై, గోవా నగరాలకు ఇప్పుడు విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకుని రాబోతోంది. తన వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడంలో భాగంగా ఈ నాలుగు నగరాలకు కొత్తగా విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. ప్యాసింజర్, కార్గో రవాణా.. రెండూ అందుబాటులోకి వస్తాయి.ఏప్రిల్ 13 నుండి విజయవాడకు కువైట్, సౌదీ అరేబియాలోని దమ్మామ్ మీదుగా సోమ, బుధ, శుక్రవారాల్లో కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. జే9 3425 విమానం మధ్యాహ్నం 3:05 నిమిషాలకు కువైట్ నుంచి బయలుదేరి రాత్రి 11:05కు విజయవాడకు చేరుకుంటుంది. జే9 3426 విమానం రాత్రి 11:50




నిమిషాలకు విజయవాడ నుంచి బయలుదేరి వేకువ జామున 3:10 నిమిషాలకు కువైట్ కు చేరుకుంటుంది. సమయాల్లో మార్పులు ఉండవచ్చు.ఈ నాలుగూ అందుబాటులోకి రావడంతో జజీరా ఎయిర్‌లైన్స్ విమానాలు దేశంలో 16 నగరాలకు విస్తరించినట్టయింది.

భారత్–కువైట్ మధ్య కీలక అనుసంధానంగా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. కొత్త విమానాలు సౌదీ అరేబియాలోని దమ్మామ్ మీదుగా నడుస్తాయి. ఈ వాయు–భూ మార్గాల కలయిక ప్రస్తుత సవాళ్ల మధ్య నిరాటంక ప్రయాణాన్ని అందిస్తుందని పేర్కొంది. వందే భారత్ ప్రాజెక్ట్‌లో భాగంగా లక్నో, విజయవాడ, మధురై, గోవా లకు కొత్త విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు జజీరా ఎయిర్‌వేస్ సీఈఓ బరాథన్ పశుపతి తెలిపారు.దేశంలో రద్దీ విమానాశ్రయాల్లో ఒకటి విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్. కొత్త టెర్మినల్ నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. మొత్తం 1,265 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ విమానాశ్రయంలో ఉన్నాయి.

# అగ్నికి ఆహుతైన ఆర్టీసీ బస్సు.. కడప జిల్లాలో ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం



**కడప జిల్లా:** కడప జిల్లాలో ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లి వద్ద పల్లె వెలుగు బస్సుకు విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తం కావడంతో బస్సులోని 21 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. బస్సులో నుంచి మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన సిబ్బంది, ప్రయాణికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కానీ అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. కాగా, అప్రోచ్ రోడ్డుకు మట్టి ఎక్కువగా వేయడంతో విద్యుత్ లైన్ బస్సుకు తాకి ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు.వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లె వద్ద విద్యుత్ వైర్లు తాకడంతో ఓ పల్లెవెలుగు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సులోని 21 మంది ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే కిందికి దిగిపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది

# విజయసాయిరెడ్డి ఇంట్లోనే ఉంటున్న రఘురామకృష్ణంరాజు

**అమరావతి:** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఉప్పూ, నిప్పుగా వ్యవహరించి, ఎక్స్ లో రోజూ ట్వీట్ల వార్ చేసుకున్న రఘురామకృష్ణంరాజు విజయ సాయిరెడ్డి ఇప్పుడు మంచి మిత్రులుగా మారి పోయారట. అంతే కాదు విజయసాయిరెడ్డి ఇంట్లోనే రఘురామకృష్ణంరాజు ప్రస్తుతం కుటుంబంతో కలిసి నివసిస్తున్నారట. ఈ సంచలన విషయాల్ని రఘురామకృష్ణంరాజు తాజాగా టీవీ9కి ఇచ్చిన ఇంటర్వ్యూలోనే వెల్లడించారు. విజయసాయిరెడ్డికీ, తనకూ మధ్య విభేదాలు



ఇంకా కొనసాగుతున్నాయా అన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చిన రఘురామకృష్ణంరాజు.. ఆయనతో తనకు విభేదాలు లేవని, స్నేహం ఉందని అనుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మధ్యే తమ మధ్య స్నేహం చిగురించినట్లు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఇంటి పక్కన ఓ 50 ఇళ్లు ఉన్నాయని, అక్కడే విజయసాయిరెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. అయితే ఈ మధ్య వైసీపీలో లేకపోవడంతో ఇక్కడికి రావడం తగ్గించారన్నారు.

తాను ఆ ప్రాంతంలో ఇంటి కోసం సినీ నిర్మాత ఆదిశేషగిరిరావును సంప్రదిస్తే.. విజయసాయిరెడ్డి ఇల్లు ఉందని, అభ్యంతరం ఉందా అని అడిగితే లేదని చెప్పినట్లు రఘురామకృష్ణంరాజు తెలిపారు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లు కాకుండా అద్దె ఇచ్చే ఉంటాను కాబట్టి అందులోకి వెళ్లేందుకు ఇష్టపడినట్లు వెల్లడించారు. గతంలో విజయసాయిరెడ్డికీ, తనకూ మధ్య ట్వీట్ వార్ నడిచిన మాట వాస్తవమేనని, అయితే ఆ ట్వీట్లు ఆయన పెట్టలేదని, జగన్ దగ్గర ఉన్న ఓ వ్యక్తి వీటిని పెట్టేవాడన్నారు.సాయిరెడ్డి వల్గర్ గా ట్వీట్లు పెట్టే వ్యక్తి కాదని, పార్లమెంటరీ పార్టీ నేతగా కూడా పనిచేసిన ఆయన అంత కుసంస్కారి కాదన్నారు.

సోమవారం, ఏప్రిల్ 06, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ప్రభుత్వానికి కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి.. హుజూరాబాద్ ప్రజలను శిక్షించకండి: పాడి కౌశిక్ రెడ్డి



హైదరాబాద్:హుజురాబాద్‌లో డంపింగ్ యార్డును రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అయినా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చే చెత్త మొత్తం మా హుజురాబాద్ కు తీసుకురావడం ఎందుకు? మా ప్రజలు ఏం తప్పు చేశారు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.నిన్న నేను హుజురాబాద్ బంద్‌కు పిలుపునిస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి అద్భుతంగా విజయవంతం చేశారని తెలిపారు. ఒక్క దుకాణం కూడా తెరవకుండా ప్రజలు ఐక్యంగా నిలబడి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఇది హుజురాబాద్ ప్రజల ఆవేదనకు నిదర్శనమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నా మీద కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి. కానీ హుజురాబాద్ ప్రజలను శిక్షించకండి అని కోరారు. ఇతర ప్రాంతాల చెత్తను మా హుజు రాబాద్ పై మోపాలని ప్రయత్నించడం అన్యాయమని అన్నారు.నిన్నటి బంద్‌తో ప్రభుత్వం మేల్కొని వెంటనే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# అయ్యో.. ఇంట్లో ఫ్రిడ్జ్ పేలి ఇద్దరు మృతి.. మీరూ ఆ తప్పు చేస్తున్నారా..

నిర్మల్ జిల్లా:నిర్మల్ జిల్లా కేంద్రంలో తీవ్ర విషాదం జరిగింది. ఇంట్లోని ఫ్రిడ్జ్ పేలి ఇద్దరు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన బంగల్ పేట్ వద్ద మహాలక్ష్మివాడలోని సి బ్లాక్ డబుల్ బెడ్రూమ్ ఇంట్లో జరిగింది. ఆ ఇంట్లో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో ఫ్రిడ్జ్ పేలింది దాంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న ఇద్దరికీ తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే చుట్టుపక్కల స్థానికులు క్షతగాత్రులను అంబులెన్సులో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ, ఇంటి యజమాని



మరణించారు.ఇక ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వేసవిలో ఫ్రిడ్జ్, ఏసీల వాడ కాలతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు పలు సూచనలు చేశారు. అయితే ఫ్రిడ్జ్ పేలిన ఘటనతో పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చాలానే జరిగాయి. ముఖ్యంగా వేసవిలో ఫ్రిడ్జ్‌లు పేలిపోతున్న ఘటనలు రోజురోజుకూ పెరు గుతున్నాయి. అయితే ఫ్రిడ్జ్ పేలిపోవడానికి చాలా కారణాలు ఉండొచ్చు. వాటిలో ఎక్కువ శాతం మన నిర్లక్ష్యమే ప్రధాన కారణం అని నిపుణులు చెబుతున్నారు. చిన్న తప్పుతో ప్రాణాలు కోల్పోతున్నారని అంటున్నారు.
ఫ్రిడ్జ్ ను ఉపయోగించడంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచనలు చేస్తున్నారు. ఫ్రిడ్జ్ లో అవసరానికి మించి పదార్థాలు నిల్వ చేయడం వల్ల గాలి సరిగా తిరగదు. ఇది కంప్రెసర్ పై అధిక ఒత్తిడిని పెంచుతుంది. దాంతో కంప్రెసర్ ఎక్కువ పని చేయడం వల్ల అది వేడెక్కి పేలిపోయే అవకాశం ఉంది. అలాగే.. ఫ్రిడ్జ్ ను ఓవర్ లోడ్ చేయడం వల్ల విద్యుత్ వినియోగం కూడా పెరుగుతుంది. ఇది షార్ట్ సర్క్యూట్ కు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిర్మల్ లో జరిగింది ఇలాంటి ఘటనే..అలాగే ఫ్రిడ్ ప్లగ్, సాకెట్ లలో ఏమైనా లోపాలు ఉండడం, తడిగా ఉండే ప్రదేశాల్లో ఫ్రిడ్జ్ పెట్టడం, నాణ్యతలేని వైర్లను వాడటం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉంది. అలాగే, ఉంటాయి.

## అదే జరిగితే.. హన్మకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటానన్న మాజీ అసెంబ్లీ స్పీకర్

హైదరాబాద్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సీఎం అనే స్థాయిని మర్చిపోయి కల్లు తాగిన కోతిలా ప్రవర్తిస్తున్నారని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ని అగమ్యగోచరంగా చేస్తున్న అర్భకుడు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేసారు. రేవంత్ రెడ్డి కేరళలో పినరై విజయన్ గారిపైన మాట్లాడుతున్నాడని.. జాతీయ రాజకీయాల్లో ముఖ్యనేతగా ఉన్న విజయన్ గారిపై మాట్లాడే స్థాయి రేవంత్ కి లేదన్నారు.
రేవంత్ ఆ పని చేస్తే హన్మకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటా: మాజీ స్పీకర్
కేరళలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నేను ఫ్లయిట్ ఏర్పాటు చేస్తాను.., మా తెలంగాణా కి వచ్చి 6 గ్యారెంటీల అమలు చూడమ ంటున్నాడు. రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలు అమలు చేశానని చూపిస్తే నేను హనుమకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటానన్నారు. శాసన మండలిలో... గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ మీద చర్చ, పద్దులపై చర్చలు అత్యంత ప్రధాన అంశాలు..ఆ అంశాల మీద చర్చ సమయంలో రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళాడని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై నెగిటివ్ కామెంట్స్ చేశారని ఫైర్‌శాసనసభ, శాసనమండలిలో సభ్యుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలే కరువయ్యాయన్నారు. సభను సక్రమంగా నిర్వహించలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టక ముందు, కట్టిన తర్వాత రాష్ట్రంలో పంటల దిగుబడి ఎలా వుందో అందరికీ తెలుసు... కానీ కేంద్ర మంత్రి పార్లమెంటు లో మాట్లాడుతూ కాళేశ్వరం, లక్ష కోట్లు నీళ్ల పాలు అయ్యాయని, నెగటివ్ కామెంట్స్ చేసాడు... ఆ కేంద్ర మంత్రికి తన శాఖపై అవగాహన లేదన్నారు. గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండించిన మధుసూదనాచారినిన్న గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.. రాహుల్ గాంధీ ఆఫీస్ లో మోడీ ఫోటో పెడుతున్నారా అని కాంగ్రెస్ వారిని అడుగుతున్నానన్నారు.కడియం శ్రీ హరి



ఏ పార్టీ యో, ఘన్‌పూర్ ప్రజల చేత రెఫరెండం పెట్టించాలి... శ్రీహరి చిల్లరగా వ్యవహ రిస్తున్నారని అన్నారు. మిగతా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యే విషయంలో ఇలానే రెఫరెండం నిర్వహించాలనేది నా అభిప్రాయం అని పేర్కొన్నారు.
గజ్వేల్ క్యాంప్ ఆఫీస్ పై దాడి ప్రజాస్వామ్యంపై దాడి: దాస్యం వినయ్ భాస్కర్
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ గారి గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. అధికార పక్షమే ప్రభుత్వ కార్యాలయాలపై దాడిని చేయించటాన్ని ప్రజాస్వామ్యంపై దాడిగా పరిగణిస్తున్నాం అన్నారు.తెలంగాణలో పక్క రాష్ట్ర తరహా ఫ్యాక్షన్ రాజకీయాలకు, దాడులకు కాంగ్రెస్ పాల్పడుతోందన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో సైతం ఈ తరహా దాడులను చూశామని, నాడు సరైన రీతిలో సమాధానం చెప్పామని అన్నారు. రానున్న రోజుల్లో సైతం సరైన బుద్ధి చెబుతామని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తుంటే... దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ ఇలాంటి దాడులకు
తెగబడుతోందని మండిపడ్డారు. డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు.

## విశ్వవిద్యాలయాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

: మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి

హైదరాబాద్ : రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలలో ఖాళీలను భర్తీ చేయకుండా కేవలం అభివృద్ధి ప్రణాళిక అనే అంశాన్ని ముందుకు తీసుకురావడం శోచనీయమని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రధానంగా విద్యా, వైద్యం అనేది అన్ని పార్టీల మేనిఫెస్టోలో ముఖ్యమైన ప్రణాళిక ఉంటాయి కానీ ఆచరణలో అది అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. తీరా బడ్జెట్ కేటాయింపుల్లో దాని యొక్క స్వరూపం బయటపడుతుందని పేర్కొ న్నారు. ముఖ్యంగా ప్రస్తుతం యూనివర్సిటీలలో దాదాపుగా 72శాతం ఖాళీలు



ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా ప్రగతి అనేది సాధ్యం కానే కాదని వెల్లడిం చారు. జాతీయస్థాయిలోని ఉస్మానియా యూనివర్సిటీకి ప్రత్యేకత ఉందని, కావలసిన సిబ్బంది లేక వాటి ర్యాంకింగ్‌లు పడిపో తున్నా యని అన్నారు. విద్యకు బడ్జెట్లో 18 శాతం నిధులు కేటాయించిన గాని ఖర్చు చేయడం లేదని వివరించారు. వెంటనే సూచించారు.

## ఫ్రస్ట్రేషన్‌లో కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడుతున్నారు: దాస్యం వినయ్ భాస్కర్



హైదరాబాద్: కేసీఆర్ క్యాంప్ ఆఫీసుపై దాడిని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని విమర్శించారు. కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక సభలో కాంగ్రెస్ హామీలపై నిలదీస్తున్నారని వినయ్ భాస్కర్ తెలిపారు. ఫ్రస్ట్రేషన్‌లో కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాగా, మాజీ ముఖ్య మంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అధికారిక క్యాంప్ కార్యాలయంపై శనివారం కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అంతటితో ఆగకుండా కార్యాలయ సిబ్బందిపైనా దాడికి ప్రయత్నించారు. క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టడంతో పాటు అక్కడ ఉన్న ఫర్నిచర్, కిటికీల అద్దాలను పగలగొట్టి నానా హంగామా సృష్టించారు. దాడికి
నిరసనగా సోమవారం గజ్వేల్ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది

# ఏపీ, తెలంగాణను కలిపే ఆ జాతీయ రహదారిపై 15 రోజులపాటు నో టోల్ ఫీ

హైదరాబాద్:తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలను మరింత వేగవంతం చేసే గ్రీన్ ఫీల్డ్ హైవేపై శుభవార్త. ఖమ్మం జిల్లా నుంచి దేవరపల్లి వరకు నిర్మించిన ఆధునిక గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే ఈ మార్గంపై వాహనాల రాకపోకలు పెరుగుతూ ఉండగా, త్వరలోనే అధికారిక ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి.గ్రీన్ ఫీల్డ్ హైవే పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఖమ్మం సీపీ ఇటీవల ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్



వైరా సమీపంలో ఈ హైవేను పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ప్రస్తుతానికి దేవరపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలు వైరా వద్ద ప్రధాన రహదారిలో కలుస్తుండగా, ఏపీ వైపు వెళ్లే వాహనాలు వైరా నుంచే హైవేలోకి ప్రవేశిస్తున్నాయి. వాహనదారులకు ఎటువంటి అయోమయం లేకుండా ఉండేందుకు కీలక జంక్షన్ల వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు సైతం ఏర్పాటు చేశారు.టోల్ ఫీజు లేకుండా ప్రయాణించే సువర్ణావకాశం
ప్రయాణికులకు మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ హైవేపై మొదటి 15 రోజుల పాటు టోల్ ఫీజు లేకుండా ప్రయాణించే సువర్ణావకాశం కూడా కల్పించారు. అనంతరం టోల్ ప్లాజాల వద్ద సాధారణ రుసుములు అమల్లోకి వస్తాయని చెప్పారు. ఈ రహదారి రెండు రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థను గణనీయంగా మెరుగుపరచనుంది.
ఈ హైవే స్పెషాలిటీ ఇదేఇంజినీరింగ్ పరంగా కూడా ఈ హైవే చాలా ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రస్తుతం నాలుగు లేన్ల యాక్సెస్ కంట్రోల్ రహదారిగా నిర్మించినప్పటికీ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆరు లేన్లకు విస్తరించేలా చేశారు.

# గోల్కొండ తారామతి రిసార్ట్ లో డ్రగ్స్ పార్టీ, బాలీవుడ్ నటులు, ఈగల్ టీమ్ షాకింగ్ రైడ్

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపడానికి ఈగల్ టీమ్ శతవిధాల కృషి చేస్తుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ను కట్టడి చేయడంలో భాగంగా కఠిన చర్యలు తీసు కుంటోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిన స్పెషల్ ఫోర్స్ ఈగల్ గత కొన్ని రోజులుగా డ్రగ్స్ పార్టీలపైన వరుస దాడులు చేస్తోంది.తారామతి రిసార్ట్ లో ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలుఇటీవలే కొండాపూర్ లోని ఓ పబ్ పైన దాడి చేసిన ఈగల్ టీమ్, డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన కొంతమందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శనివారం మరో రిసార్ట్ పైన ఈగల్ టీం దాడి చేసింది. శనివారం అర్ధరాత్రి గోల్కొండ పరిధిలోని చారిత్రాత్మక తారామతి రిసార్ట్ లో ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలను నిర్వహించింది.డ్రగ్స్ తనిఖీలను నిర్వహించిన ఈగల్ టీం అధికారులుతారామతి రిసార్ట్ లో ఏర్పాటుచేసిన జాక్ అండ్ జాన్సన్ అనే హై ప్రొఫైల్ ఈవెంట్లో భారీగా డ్రగ్స్ వినియోగిస్తున్నారని సమాచారం అందుకున్న ఈగల్ టీం పక్క సమాచారంతో రంగంలోకి




దిగింది . బాలీవుడ్ కి చెందిన పలువురు నటులు కూడా ఆ పార్టీలో పాల్గొనగా ఈగల్ టీం అధికారులు డ్రగ్స్ తనిఖీలను నిర్వహించారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఈగల్ ఫోర్స్‌రిసార్ట్ మొత్తాన్ని తమ స్వాధీనంలోకి తీసుకొని అనుమానం వచ్చిన వారితో పాటు అక్కడికి వచ్చిన చాలామందికి డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలను చేశారు. అయితే అత్యంత రహస్యంగా చేపట్టిన ఈ ఆపరేషన్ కోసం ఈగల్ టీం, హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ అధికారుల సహకారాన్ని తీసుకుంది. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఇటీవల ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడంతో పాటు దాన్ని మరింత బలోపేతం చేసింది.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా బీజేపీ కౌన్సిలర్ అంకం మౌనిక ఎన్నిక








ఖానాపూర్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ గా బీజేపీ కౌన్సిలర్ అంకం మౌనిక ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏడుగురు కౌన్సిలర్లు ఆమెకు మద్దతుగా చేతులు ఎత్తడంతో చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జీవరత్నం ప్రకటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ షోయబ్ ఎన్నిక అయ్యారు.
కాంగ్రెస్ ఎమ్మెల్యే బొజ్జు వ్యూహం కౌన్సిలర్లను కొనేందుకు యత్నించడానికి నానా యత్నాలు విఫలమయ్యాయి, శనివారం జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హంగామా సృష్టించడంతో అధికారులు ఎన్నికను ఆదివారం నాటికి వాయిదా వేశారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో మందుబాబుల ఘర్షణ.. బస్సు అద్దాలు ధ్వంసం చేయడంతో..



హైదరాబాద్, ఏప్రిల్ 05: మద్యం మత్తులో ఉన్న యువకులు ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో ఘర్షణకు దిగారు. రాళ్లతో బస్సు అద్దాలను పగలకొట్టారు. దాంతో బస్సు డ్రైవర్ మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. డ్రైవర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున బర్కత్‌పురా డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పటాన్ చెరువు నుంచి కోఠికి బయలుదేరింది.మాదాపూర్‌లో ఈ బస్సును టీఎస్ 07, ఎఫ్‌జీ 7272 ఆడి కారు ఓవర్ టేక్ చేసింది. అనంతరం రహదారిపై బస్సుకు అడ్డంగా కారును ఆపారు. కారులోని యువకులు బస్సు డ్రైవర్ మొయినుద్దీన్‌తో ఘర్షణకు దిగారు. అక్కడితో ఆగకుండా.. రాళ్లు విసిరి బస్సు అద్దాలు పగలకొట్టారు. యువకులు విసిరిన రాయి.. రహదారిపై వెళ్తున్న వాహనదారుడికి తగిలి.. తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం సదరు యవకులు అక్కడి నుంచి కారులో పరారయ్యారు.బస్సు డ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# హైదరాబాద్ కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ డైవర్షన్..

హైదరాబాద్: కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపించే దిశగా పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇవాళ(ఆదివారం) ట్రాఫిక్ డైవర్షన్స్ చేశారు పోలీసులు. వాహనాల మళ్లింపు ప్రభావం ట్రాఫిక్‌పై ఏ విధంగా ఉంటుందనేది అంచనా వేసేందుకు నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ఉన్నతాధికారులు నగరవాసులకు కీలక సూచనలు చేశారు. ఈ మార్పులు నగర ట్రాఫిక్‌ను సులభతరం చేసేందుకు అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ మాట్లాడుతూ..'ఓల్డ్ సిటీ, న్యూసిటీని కలిపే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ సాఫీగా సాగటమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టాం. మొదట్లో రెండు ఏళ్ల లోపే ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తి చేస్తామని చెప్పాం. కానీ ట్రాఫిక్ సమస్యని దృష్టిలో పెట్టుకొని సంవత్సరానికే పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి' అని చెప్పారు. అలాగే నేడు ట్రయల్ రన్‌లో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ప్రధాన జంక్షన్లు.. బసవతారకం, అగ్రసేన్, సీవీఆర్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ట్రాఫిక్‌ను తగ్గించే విధంగా ఫ్రీ లెఫ్ట్‌లు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) జోయల్ డేవిస్ తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈరోజు



ఫలితం ఆధారంగా మరో వారం ఈ వన్ వే పెట్టాలా, వద్దా? అనేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు. నగర ప్రజలు, వాహనదారులు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.
అయితే, నేడు ట్రాఫిక్ డైవర్షన్‌తో నగరవాసులు కొంత గందరగోళానికి గురయ్యారు. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో రోడ్ నంబర్ల విషయంలో స్పష్టత లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదివారం రోజే ట్రాఫిక్ ఇంతగా ఉంటే పని దినాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇది కేవలం ట్రయల్ రన్ మాత్రమేనని, వచ్చే వారం రోజుల్లో పూర్తిస్థాయి అమలుపై నిర్ణయం తీసుకుంటామని ట్రాఫిక్ అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ డైవర్షన్స్‌పై నిరంతరం అవగాహన కల్పిస్తామని,
పోలీసుల సూచనలు
ప్రజలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# అమరావతి మన ఏకైక రాజధాని -- ముగ్గులతో ఆత్మగౌరవం చాటిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**శ్రీకాకుళం జిల్లా ఏప్రిల్ 05**
పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో అమరావతిని మన ఏకైక రాజధానిగా బిల్లు అమలు చేసిన సందర్భంగా కార్యాలయంలో ముగ్గులు వేసి హర్షం తెలిపిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి గడప ముందు పండుగ వాతావరణం ఉట్టిపడేలా రంగురంగుల ముగ్గులు వేయాలని, అవి కేవలం అలంకరణకే పరిమితం కాకుండా తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఉండాలని తెలిపారు. అమరావతి రాజధాని పట్ల మన నిబద్ధత, ఐక్యత స్పష్టంగా కనిపించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.అలాగే ఈ ముగ్గులు అమరావతి స్ఫూర్తిని, అభివృద్ధి పట్ల మన ఆకాంక్షను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై మనకున్న కృతజ్ఞతా




భావాన్ని తెలియజేసేలా ఉండాలని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం



ఈ కార్యక్రమాన్ని పండుగలా భావించి, గడప ముందు ముగ్గులతో ఆనందోత్సాహాలను పంచుకుంటూ అమరావతికి మద్దతుగా తమ స్వరం వినిపించారు.ఈ మండల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాతపట్నం మండల 34 గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఆత్మీయ వీడ్కోలు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**శ్రీకాకుళం జిల్లా ఏప్రిల్ 04**
గ్రామాలాభివృద్ధికి సర్పంచుల సేవలు అమూల్యం -- సభలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రశంసలు.



పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల కె ఎస్ ఎం ప్లాజాలో మండల సర్పంచులకు ఘన సత్కారం చేసి మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అధ్యక్షతన స్థానిక కె ఎస్ ఎం ప్లాజాలో 34 గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీ కాల ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు.అనంతరం సర్పంచుల పరిపాలన విధానం,గ్రామాభివృద్ధిలో వారు చేసిన సేవల గురించి మాట్లాడి, వారి కృషిని ప్రశంసించారు.గ్రామ స్థాయి అభివృద్ధికి సర్పంచులు కీలక పాత్ర పోషించారని, వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులను సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల ఎన్డీఏ కూటమి నాయకులు, సర్పంచులు,సర్పంచు ప్రతినిధులు, వార్డు మెంబర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**శ్రీకాకుళం జిల్లా ఏప్రిల్ 05**
మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో కోర్టు కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చూపిన దారి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అలాగే, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేతల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆశయాలను యువతకు చేరవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని మహానేతకు నివాళులు అర్పించారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణం:-తహాశీల్దార్ జి.సుభద్రమ్మ

**- ఆల్ ఇండియా చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో 4,5,6,7,8,9వ ర్యాంకులు సాధించిన శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు,ఎం ఐ ఛాంపియన్ ఇండియా సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా మ్యాథ్స్, చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో .జాతీయస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన 10వ తరగతి విద్యార్థి ఎస్.అయాజ్ అలీ.. అభినందించిన తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంఈఓ-2 సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివ లక్ష్మి రెడ్డి**



**పాములపాడు(ఏప్రిల్-5):-:-**
నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన పాములపాడులోని, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చారు. ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ చాలెంజ్ ఎగ్జామ్స్ లో జాతీయస్థాయిలో 5వ ర్యాంకు సాధించిన సయ్యద్.అయాజ్ అలిని తహాసిల్దార్-జి.సుభద్రమ్మ, మండల ఎద్యుకేషనల్ ఆఫీసర్- సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివ లక్ష్మారెడ్డి లు అభినందించారు.





ఎం ఐ ఛాంపియన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా 4వ ర్యాంక్ నుండి 9వ ర్యాంక్ వరకు సాధించి పతకాలు గెలుచుకున్నారు. ఈ పరీక్షల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని మొత్తం 24 గోల్డ్ మెడల్స్, 13 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మొత్తం 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 32 మంది విద్యార్థులు 44 జాతీయ స్థాయి పతకాలు సాధించడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ జి.సుభద్రమ్మ,, మండల విద్యా అధికారిణి-2 సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇటువంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీస్తాయని అన్నారు.కార్పొరేట్ పాఠశాలలతో పోటీగా గ్రామీణ పాఠశాల అయిన శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పతక విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ అందజేశారు. 10వ తరగతి విద్యార్థిని ఉమాశ్రీ మాథ్స్, సైన్స్, ఇంగ్లీష్‌లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించగా, అనీషా రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకుంది. సయ్యద్.అయాజ్ అలీ మాథ్స్‌లో గోల్డ్ మెడల్, శృతి సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే విష్ణువర్ధన్, ప్రశాంత్, దీక్షిత, వర్షిణి, ఇషాంత్ చంద్ర తదితర విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ దేవిక, శ్రీశైలం జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ సన్వర్ ఖాన్, టిడిపి జూపాడుబంగ్లా కన్వీనర్ పుల్లన్న యాదవ్, కల్చరల్ ఇన్‌చార్జ్ షాజహాన్, అకాడమిక్ ఇన్‌చార్జ్ బాలకృష్ణమ్మతో పాటు ఉపాధ్యాయులు సురేంద్ర, నారాయణ, హబీబుల్లా, రామస్వామి, రాణి, పుష్ప, శ్రీలక్ష్మి, చంద్రకళ, గాయత్రి, జయలక్ష్మి, నసీమా తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణాలకు చార్జీలు రద్దు , బ్యాంక్ మేనేజర్ నిర్మలా కుమారి,

**ఉలవపాడు ఏప్రిల్ 4**
ఉలవపాడు మండలం ఉలవపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ శాఖ నందు బ్యాంకు మేనేజర్ బి నిర్మల కుమారి అధ్యక్షతన బ్యాంకు ఖాతాదారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ తేదీ 1-4-2026 నుండి మా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రైతు వ్యవసాయ రుణాలను పై మూడు లక్షల



వరకు ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలు గాని డాక్యుమెంట్ చార్జెస్ గానీ లేకుండా రద్దు చేశారు. అని తెలిపారు అర్హులైన రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా 3 లక్షల వరకు రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అవకాశాన్ని ఉలవపాడు మండల పరిధిలో ఉన్న గ్రామాల రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అవసరాలను తీర్చుకోవాలని తెలిపారు. రైతులకు ఖాతాదారులకు బంగారంపై రుణాలు గ్రాముకి 9500 ఇస్తామని బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు. ఈ సమావేశంలో బ్యాంక్ సిబ్బంది ఎం.జ్యోతి, సత్యలక్ష్మి, సురేష్, శివారెడ్డి, ఎస్. మల్లికార్జున రెడ్డి, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా అమరావతి నిర్మాణం

**రాజధానికి పార్లమెంట్ ఆమోదం - ప్రజా విజయం**
**హర్షం తెలుపుతూ కొవ్వొత్తులు వెలిగించిన ఎమ్మెల్యే ఇంటూరి**


**కందుకూరు ఏప్రిల్ 4**
ప్రజారాజధాని అమరావతికి పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం తెలిపి, చట్టబద్ధత కల్పించడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు... శనివారం రాత్రి పలువురు నేతలతో కలిసి ఆయన కొవ్వొత్తులు వెలిగించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరావతిని అడ్డుకోవడానికి జగన్ అండ్ కో ఎన్నెన్ని కుట్రలు చేశారో ప్రజలు మరిచిపోలేదన్నారు. రైతులను కొట్టించడం, ముఖ్యంగా మహిళలను హింసించిన విధానం చూసి రాష్ట్ర ప్రజలంతా కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల జీవితాలతో ఆటలాడారన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ... న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర



చేసినప్పుడు ప్రజలంతా వెంట నడిచిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గం కదిలివచ్చి రైతులకు సంఘీభావం తెలిపిందన్నారు. వారి పోరాటం ఫలించి, అమరావతికి చట్టబద్ధత కలిగిందని, చివరకు న్యాయమే గెలిచిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలతో, కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో దేశానికే ఆదర్శంగా మారేలా రాజధానిని చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. జగన్ సహా ఎవరు కూడా , అమరావతిని ఎప్పటికీ ఏమీ చేయలేరని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు కందుకూరు మండలం టీడీపీ మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు బత్తిన మాల్యాద్రి, గొర్రెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం శ్రీ కోదండ రాముని కళ్యాణం

**కందుకూరు పట్టణం**
కందుకూరు పట్టణంలోనే పెద్ద బజారు నందు ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది.టీటీడీ వేదపండితులు శ్రీమాన్ గుడివర్తి అనంత వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఉదయం మురారిశెట్టి స్వామి ఇంటి వద్ద శ్రీ సీతారాముల ఎదుర్కోల కార్యక్రమం సాంప్రదాయ బద్దంగా ఎంతో



వైభవంగా నిర్వహించారు. సేవా కాలం, పారాయణ, చతుహు స్థానా అర్చన, లక్ష్మి నరసింహ హవనము, రఘు పూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గుంటూరు అగ్రహారానికి చెందిన గోగంటి అప్పలాచార్యులు వారి వ్యాఖ్యానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేలాది మంది భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం రథోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ రథోత్సవానికి మురారి శెట్టి వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కోశాధికారి అప్పల మధు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది.

# సైబర్ సెక్యూరిటీ డ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యలో తిరుగులేని ప్రకాశం... జేఎన్‌టీయూ నుంచి రెండు గోల్డ్ మెడల్స్

**కందుకూరు పట్టణం**
ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్) విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ నిర్వహించిన 12వ కాన్వొకేషన్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ కాకినాడ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కాన్వొకేషన్‌లో కళాశాలకు చెందిన షేక్ కరిష్మా -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు కొర్రపాటి అపర్ణ -- సైబర్ సెక్యూరిటీ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, యూనివర్సిటీ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ గౌరవాన్ని అందుకోవడం కళాశాలకు విశేష గౌరవంగా నిలిచింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, “విద్యార్థుల అచంచల కృషి, పట్టుదలతో పాటు కళాశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన బోధన విధానాలు, పరిశోధన ప్రోత్సాహం, నిరంతర నాణ్యతాభివృద్ధి




చర్యల సమ్మిళిత ఫలితమే ఈ విజయాలు” అని పేర్కొన్నారు. అలాగే ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్ డా. షేక్ సురియా షిహబ్ తమ పరిశోధన వ్యాసాన్ని ప్రఖ్యాత టాంజ్ స్కోపస్ జర్నల్‌లో ప్రచురించడం కళాశాలలో పెరుగుతున్న అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. “ఫ్యాకల్టీ అప్‌గ్రేడేషన్, నూతన బోధన విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ నాణ్యతా దృక్పథం, విద్యార్థుల కఠిన శ్రమ కలిసి ఈ బంగారు పతకాల విజయానికి దోహదపడ్డాయి” అని ఆయన స్పష్టం చేశారు.అంతేకాక, డా. విజయ శ్రీనివాస్ ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను, అలాగే వారి విజయానికి తోడ్పడిన అధ్యాపకులను అభినందిస్తూ, “ఇది మా విద్యార్థుల ప్రతిభకు మాత్రమే కాకుండా మా ఫ్యాకల్టీ నిబద్ధతకు కూడా ప్రతీక” అని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, “విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయాలు మా సంస్థకు గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించేందుకు విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తాము” అని తెలిపారు.విద్యార్థుల ఈ విశిష్ట విజయంపై కళాశాల మేనేజ్‌మెంట్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# రూ.7.20 కోట్లు పెట్టినందుకు వడ్డీతో సహా చెల్లించేస్తున్నాడు..



ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ అదృష్టం మామూలుగా లేదు. ముఖ్యంగా ఆ జట్టు నమ్ముకున్న యువ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన మాయాజాలంతో గుజరాత్ టైటాన్స్ నోటికాడ ముద్దను లాగేసుకున్నాడు. గత రెండు సీజన్లలో ఫామ్ లేక ఇబ్బంది పడ్డ ఈ స్పిన్ మాంత్రికుడు, ఇప్పుడు రాజస్థాన్ జెర్సీలో సింహంలా గర్జించాడు. గుజరాత్ చేతుల్లో ఉందనుకున్న మ్యాచ్‌ను తన 4 వికెట్ల స్పెల్‌తో ఒక్కసారిగా మలుపు తిప్పాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చాలా ధీమాగా కనిపించింది. ముఖ్యంగా సాయి సుదర్శన్ 73 పరుగులతో క్రీజులో పాతుకుపోయి మ్యాచ్‌ను గుజరాత్ వైపు తిప్పేస్తున్నాడు. ఆ సమయంలో బంతిని అందుకున్న రవి బిష్ణోయ్, తన గూగ్లీలతో మాయ చేశాడు. వరుసగా రెండు వికెట్లు తీసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. మొత్తం 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా సెట్ బ్యాటర్ సాయి సుదర్శన్ వికెట్ తీయడమే ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్ అని చెప్పాలి.మ్యాచ్ అనంతరం బిష్ణోయ్ తన మనసులోని మాటను పంచుకున్నాడు. "గత సీజన్ నాకు చాలా కష్టంగా గడిచింది. నా లెంగ్త్ విషయంలో చిన్న పొరపాటు జరిగినా బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లు బాదేవారు. అందుకే ఈసారి ఆఫ్-సీజన్‌లో నా బౌలింగ్ లెంగ్త్ మీద, శారీరక దృఢత్వం మీద చాలా వర్కౌట్ చేశాను. డొమెస్టిక్ క్రికెట్ ఆడి నా తప్పులను సరిదిద్దుకున్నాను. ఈరోజు నేను వైవిధ్యంగా బౌలింగ్ చేయడం వల్లే బ్యాటర్లు తడబడ్డారు" అని వివరించాడు. బిష్ణోయ్ ప్రదర్శన వల్ల రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో విజయం నమోదు చేసి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కు చేరుకుంది.

# తగలరాని చోట బంతి తగిలే.. కన్నీళ్లు పెట్టిన మహ్మద్ సిరాజ్



రాజస్థాన్ రాయల్స్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో అశోక్ శర్మ వేసిన మొదటి బంతిని యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ బలంగా బాదాడు. ఆ బంతి బ్యాట్ అంచుకు తగిలి బౌండరీ వైపు వేగంగా దూసుకెళ్లింది. వెనక వైపు ఫీల్డింగ్ చేస్తున్న మహ్మద్ సిరాజ్ ఆ బంతిని అడ్డుకోవడానికి తన ప్రాణాలను పణంగా పెట్టి గాలిలో దూకాడు. బంతిని ఆపే క్రమంలో అతను మైదానంలోనే పల్టీలు కొడుతూ బౌండరీ అవతల పడిపోయాడు. నొప్పితో విలవిలలాడిన సిరాజ్..బంతిని ఆపినప్పటికీ, సిరాజ్ కిందపడిన విధానం చూస్తే ఏదో పెద్ద ప్రమాదమే జరిగినట్లు అనిపించింది. బంతి మీద పడి దొర్లడంతో అతని శరీరానికి తీవ్రమైన గాయం తగిలింది. భరించలేని నొప్పితో సిరాజ్ అక్కడే కుప్పకూలిపోయి ఏడవడం ప్రారంభించాడు. వెంటనే జట్టు వైద్యులు మైదానంలోకి వచ్చి అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. సిరాజ్ ముఖంలో కనిపిస్తున్న బాధను చూసి క్రీడాకారులు, స్టేడియంలోని ప్రేక్షకులు ఆందోళనకు లోనయ్యారు. జట్టులో అత్యంత కీలకమైన బౌలర్ ఇలా గాయపడటం గుజరాత్ జట్టుకు పెద్ద దెబ్బగా భావించారు.సిరాజ్ మైదానాన్ని వీడటంతో అతను ఈ మ్యాచ్‌లో మళ్ళీ ఆడతాడా లేదా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ, కాసేపటి తర్వాత గుజరాత్ అభిమానులకు శుభవార్త అందింది. ఆ గాయం అంత తీవ్రమైనది కాదని, కేవలం స్వల్ప నొప్పి మాత్రమేనని వైద్యులు తేల్చారు. తక్కువ సమయంలోనే కోలుకున్న సిరాజ్, తిరిగి మైదానంలోనే కోలుకున్న సిరాజ్, తిరిగి మైదానంలోకి అడుగుపెట్టి తన బౌలింగ్ కోటాను పూర్తి చేశాడు. అతను తిరిగి రావడంతో స్టేడియం ఒక్కసారిగా చప్పట్లతో మారుమోగిపోయింది. ఈ మ్యాచ్‌లో సిరాజ్ మొదట కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినప్పటికీ, గాయం తర్వాత తిరిగి వచ్చి తన పోరాట పటిమను చాటుకున్నాడు. 32 ఏళ్ల ఈ వేగవంతమైన బౌలర్ టీమ్ ఇండియాకు మరియు ఐపీఎల్ జట్టుకు ఎంత ముఖ్యమో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. అతని పట్టుదల, ఆట పట్ల ఉన్న నిబద్ధతను నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో ప్రశంసిస్తున్నారు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఐపీఎల్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన స్టార్ ప్లేయర్



సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ షాక్..ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతున్న వేళ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ అర్థాంతరంగా జట్టును వీడి స్వదేశానికి పయనమయ్యారు. వెన్నునొప్పి గాయం తీవ్రతరం కావడంతో ఫిట్‌నెస్ పరీక్షల నిమిత్తం ఆయన ఆస్ట్రేలియాకు వెళ్లడం ఇప్పుడు ఆరెంజ్ ఆర్మీ అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది.పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు.పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు.ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటిక ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు.కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు.

# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?




బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.
ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది.ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ూ స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా? ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని చీఁూూగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు.అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి? మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్‌ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు అలర్ట్ బిల్లుగా ముందుగా కడితే ఏం అవుతుంది?




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# రికార్డ్ స్థాయిలో తిరిగి పుంజుకున్న రూపాయి విలువ! 13 ఏళ్లలో తొలిసారి!



భారత కరెన్సీ మార్కెట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. =దీ× తీసుకున్న రెండు దశల కఠిన చర్యలు మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేశాయి. ఈ చర్యల ప్రభావంతో గురువారం రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 93.10 వద్ద ముగిసింది. ఇది దాదాపు 13 ఏళ్లలో అత్యంత భారీ ఒక్కరోజు లాభంగా నిలవడంతో పాటు, రూపాయి-డాలర్ సమతుల్యతను తాత్కాలికంగా మార్చింది. గత కొన్ని నెలలుగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ వచ్చింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ వాణిజ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాల వల్ల 2026 ఆర్థిక సంవత్సరంలో రూపాయి దాదాపు 10 శాతం వరకు పడిపోయింది.మార్చి నెలలోనే అదనంగా 4 శాతం క్షీణించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ సాధారణంగా అనుసరించే డాలర్ విక్రయాలు, వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యలు సరిపోకపోవడంతో, మరింత కఠిన నిర్ణయాలకు దిగింది. ప్రత్యేకంగా బ్యాంకులు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నాయని ఆర్‌బిఐ గుర్తించింది. ఈ ప్రక్రియలో డాలర్‌కు కృత్రిమ డిమాండ్ పెరగడంతో రూపాయి మరింత బలహీనపడుతోంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్‌ను కేవలం 100 మిలియన్ డాలర్లకు పరిమితం చేస్తూ ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది.ఈ నిర్ణయం వల్ల పెద్ద ఎత్తున డాలర్ పొజిషన్లను తగ్గించాల్సి వచ్చిన బ్యాంకులు, మార్కెట్‌లో డాలర్లను అమ్మడం ప్రారంభించాయి. దాంతో సరఫరా పెరిగి రూపాయి బలపడింది. అయితే ఈ చర్యలతో బ్యాంకింగ్ రంగంపై ఒత్తిడి పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ సుమారు 4 శాతం పడిపోవడం మార్కెట్‌లోని ఆందోళనను ప్రతిబింబించింది. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ మార్పుల వల్ల బ్యాంకులకు వేల కోట్ల రూపాయల నష్టం సంభవించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఆర్‌బిఐ చర్యలు కేవలం తాత్కాలిక జోక్యం కాకుండా, కరెన్సీ మార్కెట్‌లో నియంత్రణను బలోపేతం చేసే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలుగా భావించబడుతున్నాయి. భవిష్యత్తులో గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, మూలధన ప్రవాహాలు రూపాయి దిశను నిర్ణయించనున్నాయి.

